ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
బుధవారం 1 మే 2024


తెనాలి రోడ్‌షోలో బస్సు పైకెక్కిన అభిమానులకు చంద్రబాబు అభివాదం


తెనాలి మార్కెట్ సెంటర్‌లో సభకు హాజరైన జన సందోహం

మహాజనం




చంద్రబాబు ప్రసంగానికి విజిలేస్తున్న మహిళ


తెనాలి సభలో ప్రసంగిస్తున్న అభ్యర్థి మనోహర్, చంద్రబాబు, పెమ్మసాని చంద్రశేఖర్, ఆలపాటి రాజా


చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ..


ప్రజలకు అభివాదం

- తెనాలిలో చంద్రబాబుకు నీరాజనం
- జైత్రయాత్రలా తెనాలి ప్రజాగళం
- సైకో పాలనతో అమరావతి ధ్వంసమైంది
- గొడ్డలి వేటు ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపు

తెనాలి రూరల్/ గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జనం.. జనం.. మహాజనం. తెనాలి ప్రజాగళం పోటెత్తింది. చంద్రబాబు ప్రజాగళం జైత్రయాత్రలా సాగింది. ప్రజాగళం యాత్రలో చంద్రబాబుకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. హెలిప్యాడ్ నుంచి మార్కెట్ సెంటర్‌లోని సభా ప్రాంగణం వరకు మంగళవారం జరిగిన రోడ్ షోలో చంద్రబాబుకు ప్రజల నుంచి అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ఇసుకేస్తే రాలని జనంతో తెనాలి కిటకిటలాడింది. రోడ్డుకు ఇరువైపులా అధినేత చంద్రబాబు కోసం నిరీక్షించి మరీ ప్రియతమ నేతను సభా ప్రాంగణానికి జనం తీసుకువెళ్లారు. అనంతరం తెనాలి మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను చంద్రబాబు ఎండగట్టారు. టిడ్కో ఇళ్లు ఉచితంగా పేదలకు ఇస్తామని, కూటమి మ్యానిఫెస్టోను చదివి దాన్ని అర్థం చేసుకుని చైతన్యవంతులై కూటమిని గెలిపించాలని కోరారు. సైకో పాలనతో అమరావతి ధ్వంసమై, తెనాలి అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ఏమీ చేయకుండానే అన్ని హామీలు నెరవేర్చానని జగన్ మాట్లాడుతున్నాడు. సైకో ప్రభుత్వం పోవాలి. దేశానికి ఆదర్శంగా అమరావతి రాజధాని, పోలవరం పూర్తి చేసుకుందాం.. ఆంధ్రప్రదేశ్‌ను అన్న పూర్ణగా తీర్చిదిద్దుకుందాం.. ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని చంద్రబాబు ప్రజలకు పిలుపిచ్చారు. కుటుంబం మొత్తం భరించలేక వదిలేసిన ఒంటరి జీవి జగన్ అని, ఒంటరి వాడైన జగన్ రాజధాని కట్టలేదని, పోలవరం నిర్మించలేదని, రోడ్లు వేయలేదని ప్రజలు గుర్తించాలని గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వైసీపీలాగా దోచుకోవడానికి, రాష్ట్రానికి నష్టం చేయడం కోసం పెట్టుకున్న పొత్తు కాద ని, విలువలతో కూడిన రాజకీయాల కోసం, నిజాయితీగా మన ప్రాంతం, ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీలు పెట్టుకున్న పొత్తిదని తెనాలిలో జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తెలిపారు. దార్శనికుడైన చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కోరారు.

> రాష్ట్రంలో బందిపోట్ల పాలన సాగుతుంది. దానిని తెనాలి నుంచే తరమికొడదాం. తిరుగుబాటుకు ప్రజలందరూ సిద్ధం కండి. ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించుకుని సైకో భూతాన్ని తరిమి కొట్టాలి. ప్రజలందరూ ఉమ్మడి అభ్యర్థులకు ఓటు వేసి గొడ్డలి వేటు ప్రభుత్వాన్ని సాగనంపాలి. పట్టణ ప్రాంత ప్రజలు ఎండకు భయపడి ఓటేయకపోతే గొడ్డలి మళ్లీ అధికారంలోకి వస్తుంది. ఈసారి అది ప్రతి ఇంటికి వచ్చి బెదిరిస్తుంది.
>
> \- చంద్రబాబు


బాబు ప్రసంగానికి ముస్లింల కేరింతలు



రూ. 80 కోట్లు దోపిడీ

- మళ్లీ గెలిస్తే శివకుమార్ టాక్సు చట్టబద్ధం
- తెనాలి ఎమ్మెల్యేపై ధ్వజమెత్తిన చంద్రబాబు

తెనాలిలో ఒక భయంకరమైన ఎమ్మెల్యే ఉన్నాడు. తెనాలి చరిత్రలో ఎన్నడూ జరగని అరాచకాలు జరిగాయి. సెంటు పట్టా కోసం సేకరించిన భూముల్లో 80 కోట్లు దోచిన దొంగ వైసీపీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్. వెంచర్లు వేయాలన్నా, అపార్టుమెంట్లు కట్టాలన్నా కప్పం కట్టాల్సిందే. ఈ సారి ఎన్నికల్లో తిరిగి వైసీపీకి ఓటు వేస్తే జే(జగన్) ట్యాక్సుతో పాటు శివకుమార్ ట్యాక్స్‌ను చట్టబద్ధం చేస్తాడు. మున్సిపల్ ఎన్నిక ల్లో టీడీపీ కౌన్సిలర్ ఇంట్లోకి శివకుమార్ తన అనుచరులను పంపి మద్యం బాటిళ్లు పెట్టించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అయితే సీసీ కెమెరాల్లో శివకుమార్ దొంగాటకు ముగింపుపడింది. ఆర్యవైశ్య సంఘానికి చెందిన కౌన్సిలర్ యుగంధర్‌పై దాడి చేయించాడు. మార్కెట్ యార్డులో మామూళ్లకు పాల్పడుతున్నాడు. బిల్డింగ్‌కు ఒకరేటు, స్థలాలకు ఒకరేటు అంటూ శివకుమార్ ట్యాక్సులు వసూలు చేస్తున్నాడు. ప్రశాంతంగా ఉండే తెనాలిలో ఇసుక మాఫియాతో అలజడి సృష్టిస్తూ దుర్మార్గపు పాలన చేస్తూ తిరిగి అధికారం కోసం చూస్తున్నాడు జాగ్రత్త.. అంటూ ప్రజలను చంద్రబాబు హెచ్చరించారు. కొన్ని వందల లారీల్లో ఇసుక తరలించి దోచుకున్న దొంగ ఈ సైకో ముఖ్యమంత్రికి స్వాతి ముత్యమని ఎద్దేవా చేశారు. అలాంటి వారికి తెలివైన తెనాలి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక నీ ఆటలు సాగవు.. తాట తీస్తాం. ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యవ హరించు అంటూ చంద్రబాబు శివశంకర్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు.

వైసీపీపై.. తిరుగుబాటు

ప్రజలు ప్రస్తావిస్తున్న సమస్యలు

నియోజకవర్గంలో తాగు, సాగునీటి ఇబ్బందులపై పలుచోట్ల ప్రజలు వాపోతున్నారు. టీడీపీ హయాంలో నాగార్జునసాగర్ ఆధునికీకరణ జరిగినప్పుడు సాగు నీరు చివరి భూముల వరకు వచ్చాయని, ఈ ఐదేళ్లలో కాల్వల మరమ్మతులు జరగక వందల ఎకరాలు బీళ్లు గా మారాయన్న రైతుల బాధలు విన్నప్పుడు కన్నీళ్లు వచ్చాయి. కక్ష సాధింపుతో సాగునీరు అందించడం లోనూ వివక్ష చూపుతున్న వైసీపీ నేతల వ్యవహార శైలి బాధాకరం. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల పట్టణాలతో పాటు అన్ని గ్రామాలలో ఇంటింటికి కుళాయిల ద్వారా తాగునీరు అందించేందుకు టీడీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా వైసీపీ పాలకులు పట్టించుకోలేదు.

స్థానిక ఎమ్మెల్యేపై ఆరోపణలు

గురజాల ఎమ్మెల్యేకు ప్రజలంటే చులకన భావన. సమస్య చెప్పేందుకు వచ్చిన వారికి నిమిషమే సమయం ఇవ్వడం, సమస్యల గురించి మళీమళ్లీ ప్రస్తావిస్తుంటే వారిపై కన్నెర్ర చేయడం స్థానిక ఎమ్మెల్యేకు అలవాటే. ఎమ్మెల్యే అనుచరుల ద్వారా మైనింగ్ వ్యాపారం సా గిస్తూ కోట్లు గడిస్తున్నారు. ఆపదలో ఉన్న ఏ ఒక్కరికి రూపాయి కూ డా సహాయం చేయడని ప్రజల నుంచి ఆరోపణలు ఉన్నాయి.

- ప్రజల నుంచి అపూర్వ స్పందన
- సైకో ప్రభుత్వంపై యువతలో ఆగ్రహం
- అధికారంలోకి వచ్చాక టిడ్కో గృహాల పంపిణీ
- ఆంధ్రజ్యోతితో గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని

పిడుగురాళ్ల, ఏప్రిల్ 30: సైకో ప్రభుత్వ పాలన.. స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు.. దమనకాంత నేపథ్యంలో నియోజకవర్గ ప్రజల్లో తిరుగుబాటు వ్యక్తమవుతోంది. వైసీపీ పాలనపై అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ వర్గాలకు చెందిన 19 మందిని పొట్టన పెట్టుకున్న ఎమ్మెల్యే సైకో ఇజానికి ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.. అని కూటమి తరపున గురజాలలో టీడీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న యరపతినేని శ్రీనివాసరావు తెలి పారు. ప్రచార పర్వాలు జోరుగా సాగుతున్న వేళ పలు అం శాలపై యరపతినేని ఆంధ్రజ్యోతి మాట్లాడారు. 1994లో మొట్ట మొదటిసారిగా ఎన్నికల్లో పోటీ చేసినప్పటి అపూర్వ స్పందన మళ్లీ ఈ ఎన్నికల సమయంలో ప్రజల్లో కనపడుతుం దన్నారు. అధికార అహంకారంతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సాగించిన దమనకాండపై ప్రజల్లో తిరుగుబాటు కనపడుతుందన్నారు. ప్రజలకు జగన్‌పై నమ్మకం పోయిందన్నారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పక్క రాష్ట్రాలకు తరలిపోవాల్సి రావడం బాధాకరమన్నారు. చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచేలా ఉన్న మేనిఫెస్టోను స్వాగతిస్తున్నారని తెలిపారు. వివిధ అం శాలపై యరపతినేని వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే..

ప్రచారంలో ప్రజాస్పందన

ప్రచారంలో ప్రజల స్పందన చాలా బాగుంది. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారు. రైతులు, ఎస్సీ, ఎస్టీ, వర్గాల నుంచి విశేష స్పందన కనిపిస్తుంది. గతం లో జరిగిన ఎన్నికలకు భిన్నంగా ఈ ఎ న్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలో కొత్త అనుభూతి కలిగిస్తుంది. ప్రతిచోట పార్టీ శ్రేణులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దారి పొడవున పూలతో, గజ మాలలతో ఆహ్వానించడం, హారతులివ్వడం సం తోషాన్ని ఇస్తోంది.

ప్రజల్లో ఆగ్రహం

2019 ఎన్నికల ప్రచారంలో జగన్, కాసు మహేష్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోగా యువతను ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దూరం చేశారు. ఒక వర్గానికే పథకాలు అందుతుండటంపై ప్రజల్లో ఆగ్రహం కనిపిస్తుంది. విద్యుత్, బస్సు చార్జీలు పెంపుతో పాటు ప్రజల ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. పన్నుల బాదుడు మాత్రం తగ్గడం లేదని ప్రజలు వైసీపీ పాలనపై పెదవి విరుస్తున్నారు.

సమస్యలపై హామీలు

నియోజకవర్గంలో తాగు,సాగునీరు పూర్తి స్థాయిలో అందిస్తాను. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి ఉచితంగా కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తాం. గురజాల నియోజక వర్గంలో యూత్ పాలసీ ఏర్పాటుతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తా. ఏడాదికి రెండుసార్లు జాబ్‌మేళా నిర్వహించి ఎక్కువ మందికి ఉద్యోగ అవకా శాలు అందిస్తా. సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పొలాలకు వెళ్లే రహదారులు, గ్రామాల మధ్య అంతర్గత దారుల పునరుద్ధరణ చేస్తా.

ఐదేళ్లుగా అరాచకమే..

గురజాల నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో అభివృద్ధి కన్నా అరాచకమే ఎక్కువ. అధికార పార్టీ నేతలు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ అభివృద్ధికి విఘాతకంగా మారారు. సైకో పాలనలో పిన్నెల్లి, తుమ్మలచెరువు, తురకపాలెంతో పాటు మరెన్నో గ్రామాలలో అన్ని సామాజికవర్గ ముఖ్యనేతలపై అక్రమ కేసులు పెట్టారు. ప్రశ్నిస్తే దాడులకు తెగబడ్డారు.


మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ఎంతో బాధ కలిగింది

వైసీపీ అధికారంలోకి వచ్చాక పిన్నెల్లి, తురకపాలెం, జింకలపాలెం, మోర్జంపాడు తదితర గ్రామాల్లో వైసీపీ మూకలు టీడీపీ శ్రేణులపై దాడులకు తెగ బడ్డారు. వారి ఆస్తుల నష్టానికి గురిచేశారని బాధితులు చెప్పి నప్పుడు ఎంతో బాధకలిగింది. కొద్దిరోజుల క్రితమే ఐదేళ్ల క్రితం ఊరుదాటి వెళ్లిన ఎన్నో కుటుంబాలను తిరిగి సొంత ఊర్లకు, సొంతింటికి చేరేలా చేశాను.


ప్రసంగిస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, వేదిక పైన నరేంద్రకుమార్ తదితరులు


వైసీపీ కక్కుర్తి రాజకీయాలు

● ఐజేఎం అపార్ట్‌మెంట్ వాసుల సమావేశంలో డాక్టర్ పెమ్మసాని

పెదకాకాని, ఏప్రిల్ 30: నేరుగా పోటీ చేయలేమని భయం ఏర్పడిందో ఏమో కానీ దొడ్డిదారి రాజకీయాలకు కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారు. జనసేన పార్టీ సింబల్ అయిన గాజు గ్లాసును పోలిన మరో గుర్తును ద్వారా ఎన్నికల్లో పోటీకి ప్రయత్నిస్తున్నారు' అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నంబూరులోని ఐజేఎం రెయిన్ ట్రీ అపార్ట్‌మెంట్ వాసులతో మంగళవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సింహం సింహం అని చెప్పుకొని జగన్ ఎన్నికలు వచ్చేసరికి కక్కుర్తి రాజకీయాలకు తెర తీశారు. ఒక పార్టీ పేరు చెప్పుకొని గాజు గ్లాసు గుర్తు ద్వారా నాపై, చంద్రబాబు, లోకేశ్, మరికొన్ని ఆరు నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తుపై ఇండిపెండెంట్(స్వతంత్ర) అభ్యర్థులని పోటీచేయిస్తున్నారు. అంతభయం ఎందుకు మీకు? ప్రజలందరికీ ఒకటే చెప్పాలనుకుంటున్నాం. మన గుర్తు సైకిల్ గుర్తు. గుంటూరు పార్లమెంట్‌లోని ఒక తెనాలి నియోజవర్గంలో అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ సైకిల్ గుర్తు ఉంటుందని గుర్తుపెట్టుకోవాలి. మనకి ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నా ప్రజలకు ఉపయోగపడేలా చేయకపోవడం అనేది వైసీపీ నాయకుల వైఫల్యం. మన గ్రామానికి ఆ నేతల గురించి ప్రజలకు బాగా అర్థమైంది. జగన్ ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేకత, టీడీపీపీపై ఆశావహ దృక్పథం వ్యక్తం అవుతుంది. మరికొద్ది రోజుల్లో వెలవడే ఎన్నికల ఫలితాల ద్వారా టీడీపీకి 150 అసెంబ్లీ సీట్లు, 23 పార్లమెంట్ సీట్లు వచ్చిన ఆశ్చర్యపోనవసరం లేదు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు ఇతర మౌలిక సదుపాయాలతో పాటు ప్రజలకు కావాల్సిన ఇతర సౌలభ్యాలు కల్పించడం టీడీపీ లక్ష్యం అన్నారు. పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సరైన సమయంలో ఓటు హక్కును సరైన వ్యక్తికి వేయకపోతే ఎలాంటి నష్టం జరుగుతుంది? అనే అంశంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి. మీ విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలని కోరుతున్నాను. రెయిన్‌ట్రీ అపార్ట్‌మెంట్ వాసులకు అందుబాటులో పక్కనే ఉన్న డాంగేనగర్‌లో పోలింగ్ బూత్ ఏర్పాటుచేశాం. అందరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలి. జనసేన నియోజకవర్గ నాయకులు వడ్రానం హరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

టీడీపీకే క్షత్రియ సేవాసంఘం మద్దతు

క్రోసూరు, ఏప్రిల్ 30: పల్నాడు జిల్లాలో పోటీచేస్తున్న టీడీపీ అభ్యర్థులకు క్షత్రియ సేవాసంఘం మద్దతు ప్రకటిస్తుందని ఆసంఘ పల్నాడుజిల్లా అధ్యక్షుడు గొట్టుముక్కల బలరామకృష్ణంరాజు తెలిపారు. మంగళవారం ఆయన క్రోసూరులో విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం తమను అన్నివిధాలా మోసం చేసిందన్నారు. క్షత్రియ కార్పొరేషన్ కంటి తుడుపుచర్యగా ఏర్పాటు చేసి నిధులు, విధులు నియామకాలు ఏవీ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. జిల్లాలో ఇప్పటికే తమ సామాజికవర్గానికి చెందిన వారు టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా ఉన్నారన్నారు. సమావేశంలో 88 తాళ్ళూరు మాజీ సర్పంచ్ వాసుదేవ మహరాజ్, సంఘ నేతలు కళ్ళేపల్లి వెంకటేశ్వరరాజు, నాగరాజు, నర్సరాజు తదితరులు పాల్గొన్నారు.


నాడు నిండు కుండగా టెయిల్‌పాండ్ రిజర్వాయర్, నేడు వెలవెలబోతూ..

అడుగంటిన టెయిల్ పాండ్ రిజర్వాయర్

రెంటచింతల, ఏప్రిల్ 30: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో నీళ్ల అడుగంటిపోవడంతో కళావిహీనంగా దర్శనమిస్తుంది. 2023 జులై నుంచి ఆశించినంత స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఏడాది మొత్తం కూడా 1 ఎంయు విద్యుదుత్పత్తికి పరిమితమైంది. ఈ సారి రిజర్వాయర్‌లో కేవలం 2.950 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. గత నెల 13 నుంచి మూడు రోజుల పాటు పులిచింతలకు 5 గేట్లను మీటరన్నర మేర ఎత్తి 3 టీఎంసీల నీటిని వదిలారు. ఎగువన భారీ వర్షాలు కురవకపోవడమే సమస్యకు కారణం.

నియంత పోకడలతో జగన్ ప్రభుత్వం

● శ్రీకృష్ణ దేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణ
● నకరికల్లు మండల గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం


మాట్లాడుతున్న కన్నా, పక్కన ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు

నకరికల్లు, ఏప్రిల్ 30: ఒక్క సాగు నీటి ప్రాజెక్టు ఊసే లేకుండా వైసీపీ మేనిఫెస్టో ఉందని, ఒక్క ఎకరాకు సాగు నీరు అందించటానికి స్థిరీకరణ చేసే అవకావం లేని దయనీయ పరిస్థితుల్లో రాష్ట్రం ఉందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణలు తెలిపారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలోభాగంగా మండలంలోని చాగల్లు, కండ్లకుంట, చీమలమర్రి, చల్లగుండ్ల, నకరికల్లు, నరసింగపాడు గ్రామాల్లో కన్నా, లావు విస్తృతంగా పర్యటించారు.


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల కోసం చేపట్టిన గోదావరి - పెన్నా నదుల అనుసంధానం, వరిక పుడిశెల, ఇండో ఇజ్రాయేలు ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటుచేసి తాగు నీటిని అందజేస్తామన్నారు. గుక్కెడు మంచి నీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నాసిరకం మద్యంతో ప్రజలు గొంతు తడుపుకొనే పరిస్థితి ఇక్కడ ఉందన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమం అందించే దిశగా టీడీపీ మేనిఫెస్టో రూపకల్పన జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను అభ్యున్నతిలోకి తీసుకువచ్చేలా సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజల్లో నమ్మకం కలిగిందన్నారు.

కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సంక్షేమం ముసుగులో లూటీ చేయటం తప్పా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. సహజ సంపదను దోచుకోవటంతో పాటు ప్రజలను, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలనకు అంతం పలికేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు.

జననీరాజనం... మండుటెండను సైతం లెక్క చేయకుండా మంగళవారం మండలంలో ప్రజలు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణకు ప్రజలు నీరాజనం పలికారు. మహిళలు ఆనందంతో కేరింతలు కొట్టారు. కండ్లకుంటలో కన్నా చంటిబిడ్డను ఎత్తుకొని ప్రేమతో ముద్దాడారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నేతలు నలబోతు వెంకటరావు, కనుమూరి బాజీచౌదరి, నాగోతు శౌరయ్య, రావెల సత్యనారాయణ, జ్ఞాన కోటేశ్వరరావు, రావెల సాయి నవీన్, కోడెల అబ్బయ్య, పమిడి బాలకృష్ణ, అలపర్తి రమేష్, మాదాల కృష్ణబాబు, శాఖమూరి శ్రీను, కేసినేని వెంకటరత్నం, నల్లగట్ల శ్రీను, పెమ్మసాని వీరయ్య, నల్లగట్ల మల్లయ్య, గుంటుపల్లి పూర్ణచంద్రరరావు, నాదెండ్ల సత్యనారాయణ, జూనెబోయిన హరీష్, స్వర్ణ రామారావు, తిరుమలశెట్టి వెంకటరావు, జనసేన నేతలు బత్తిన శ్రీనివాసరావు, రాఢ్ల శ్రీను, రావెల గోపీకృష్ణ, బీజేపీ నేతలు నలబోతు వెంకటరావు, శంకరరావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, మున్వర్ బాజీ తదితరులు పాల్గొన్నారు.


కండ్లకుంట ర్యాలీలో నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

వైసీపీ అభ్యర్థి కోనపై ఈసీకి ఫిర్యాదు

బాపట్ల, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చిన బాపట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతిపై చర్యలు తీసుకోవాలని జైబీమ్ రావ్ భారత్‌పార్టీ నుంచి బాపట్ల పార్లమెంట్ స్థానానికి పోటీచేస్తున్న పఠ్రె కోటయ్య ఎన్నికల కమిషన్‌కు ఫ్యాక్స్ ద్వారా సోమవారం ఫిర్యాదుచేశారు. అఫిడవిట్‌లో పేర్కొన్న ఇంటి స్థలం అసైన్డ్ భూమి అయితే దానిని సొంత స్థలంగా పేర్కొన్నారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రికార్డులు తారుమారు చేశారని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. పూర్తి ఆధారాలతో ఆర్వోకు ఫిర్యాదు చేశానని అందులో వివరించారు. ఎమ్మెల్యే కోన రఘుపతి అఫిడవిట్‌పై అభ్యంతరం లేవనెత్తాననే అక్కసుతో ఆయన అనుచరులు తనపై బెదిరింపులకు దిగారని, జోగిరాజా అనే వ్యక్తి ఇంటికి వచ్చి కత్తితో పొడిచి చంపేస్తానని ఫోన్‌లో బెదిరంచారని ఫిర్యాదులో వివరించారు. ఈ విషయంపై బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయబోతే దానిని తీసుకోలేదని పఠ్రె కోటయ్య ఆరోపించారు. పైగా తననే బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను అభ్యర్థించారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరాడని దాడి

● ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

దాచేపల్లి, ఏప్రిల్ 30: 'వైసీపీని వీడి టీడీపీలో చేరడమే అతను చేసిన తప్పు. మమ్మల్ని కాదని టీడీపీలో చేరతావా? నీకు ఎంత అహంకారం. మా మాట అంటే లెక్కలేదు..' అంటూ వైసీపీ నేతలు టీడీపీ కార్యకర్తపై దాడిచేసి గాయపరిచిన సంఘటన మంగళవారం దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామంలో జరిగింది. బాధితుడి కుటుంబ సభ్యుల సమాచారం మేరకు.. కేశానుపల్లికి చెందిన జక్కుల కోటేశ్వరరావు ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అప్పటి నుంచి కోటేశ్వరరావుపై వైసీపీ నేతలు బెదిరింపులకు పాల్పడటం, కవ్వింపు చర్యలు చేపట్టడం చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఇంటివద్ద వున్న కోటేశ్వరరావును నలుగురు వైసీపీ నాయకులు పట్టుకొని రాయితో దాడిచేసి గాయపరిచారు. కుటుంబసభ్యులు, స్థానికులు వెంటనే గాయపడిన కోటేశ్వరరావును దాచేపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న దాచేపల్లి పోలీసులు గ్రామానికి చేరుకొని బందోబస్తు నిర్వహిస్తున్నారు.

భారీగా నగదు సీజ్

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.11,30,500 భారీనగదు సీజ్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీల్లో ఏప్రిల్ 30 సాయంత్రం 6 గంటల వరకు రూ.2,66,91,103 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేసినట్టు పేర్కొన్నారు.

కాసును నిలదీసిన
కాపు సంఘీయులు

● ఆగ్రహంతో ఊగిపోయిన మహేష్‌రెడ్డి..
● సొంత పార్టీ నేతల్లోనూ అసంతృప్తి
● చేద్దాం.. చూద్దాం అంటూ తప్పుకున్న కాసు

గురజాలటౌన్, ఏప్రిల్ 30: వైసీపీ గురజాల అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మండలంలోని పల్లెగుంత గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ముందుగా ఎస్సీ కాలనీలో ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడిగేందుకు మాత్రమే వస్తారు.. తరువాత పట్టించుకోరు.. ఐదేళ్లు పదవిలో ఉండి మాగ్రామానికి ఏం చేశావంటూ గ్రామస్థులు కాసును నిలదీశారు. చేస్తాం..చూస్తాం అంటూ ఆ వీధి దాటి ముందుకు వచ్చారు. అయితే కాపు సంఘీయులు తమకు సమా ధానం చెప్పాలంటూ నిలదీశారు. అయితే కాసుని నిలదీసిన వారిలో సొంతపార్టీ (వైసీపీ)కిచెందిన వారూ ఉండడం గమనార్హం. దీంతో కాసు ఒక్కసారిగా స్వరం పెంచి చేస్తాం.. చూస్తాం అని చెప్పాగా అంటూ గదమాయించారు. కాపు సంఘీయులు వెనక్కు తగ్గకుండా ఐదేళ్లుగా ఇదే చెప్పారు.. ఎన్నికలు కూడా వచ్చాయి.. ఇప్పుడూ అదే చెప్తున్నారంటూ మరోమారు గట్టిగా నిలదీశారు. దీంతో ఆగ్రహించిన కాసు కాపు సంఘీయులపై దూసుకెళ్లారు. చేస్తాం అని చెబుతున్నాగా.. నోర్మూ యండి అంటూ అరిచి ఎన్నికల ప్రచారాన్ని మధ్యలోని నిలిపేసి వెళ్లిపోయారు.


కాపు సంఘీయులపై ఆగ్రహంతో ఊగిపోతున్న కాసు

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక పల్లెగుంతలో సచివాలయం ఏర్పాటు చేశారు. 2021 జూన్‌లో తన సామాజిక (రెడ్డి) వర్గీయులు అధికంగా ఉన్న అంబాపురంకు సచివాలయం తరలించారు. 2020లో రాష్ట్రమంతా వైసీపీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా, అదే క్రమంలో పల్లెగుంత గ్రామంలో 57 ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయి. అయితే ఆసమయంలో లబ్ధిదారులకు ఇవ్వాల్సిన ఇళ్ల పట్టాలను ఎన్నికల కోడ్‌కు కొద్దిరోజుల ముందు అందించారు. పల్లెగుంతలో 2180 గృహాలుండగా, వీటిలో సుమారు 200 దాకా కాపు కుటుంబాలు ఉంటాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక కాపు సామాజిక వర్గీయులు నివసిస్తున్న వీధుల్లో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదు. దీంతో ఆదివారం రాత్రి తమ గ్రామానికి వచ్చిన కాసును కాపు సంఘీయులు అభివృద్ధిపై నిలదీశారు. వారికి సరైన సమాధానం ఇవ్వకుండానే కాసు ఎన్నికల ప్రచారాన్ని మధ్యలోనే నిలిపేసి వెళ్లిపోయారు.

సీఎం జగన్‌రెడ్డి పెద్ద పెత్తందారుడు

● 1596వ రోజుకు ఆందోళనలు


వెంకటపాలెం శిబిరంలో మహిళల నిరసన

తుళ్లూరు, ఏప్రిల్ 30: సీఎం జగన్‌రెడ్డి పెద్ద పెత్తందారుడని, రాజధాని గ్రామాల రైతులు ఆరోపించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు ధర్నా శిబిరాలు ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న నిరసన దీక్షలు, ఆందోళనలు మంగళవారం నాటికి 1596వ రోజుకు చేరుకున్నాయి. ఈ సదర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. భూములిచ్చిన రైతుల నేలపై నుంచి పాలనచేస్తూ మూడు రాజధానులని అమరావతిని నాశనం చేయాలనుకోవటం సిగ్గు చేటన్నారు. అమరావతి అభివృద్ధిని కొనసాగించటం చేతకానివారు మూడు రాజధానులు పెడతామని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో అమరావతి ద్రోహులను ఇంటికి పంపుతామని స్పష్టంచేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో రైతుల ఆందోళనలు, నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గంగాధర్

టీడీపీ వైపు నాయీ బ్రాహ్మణులు

● టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్

మాచర్ల రూరల్, ఏప్రిల్ 30: నాయీ బ్రాహ్మణులు టీడీపీ వైపే ఉన్నారని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. మంగళవారం దుర్గి మండలం ముటుకూరులో నిర్వహించిన నాయీ బ్రాహ్మణుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ డిక్లరేషన్ నాయీ బ్రాహ్మణులకు హామీలతో కూడిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీ ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. లావు శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయీ బ్రాహ్మణ సంఘ నేతలు మాచర్ల హనుమంతురావు, నాగేశ్వరరావు, కొల్లిపాక వెంకటేష్, దుర్వాకుల నాగేశ్వరరావు, మర్రిపల్లి నరేంద్ర, రవితేజ, మద్దిరాల నాగరాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీ మృతి

శావల్యాపురం, ఏప్రిల్ 30: ద్విచక్రవాహనం, ఆటో ఢీకొనడంతో వ్యవసాయ కూలీ మృతిచెందిన సంఘటన మండలంలోని కారుమంచి సమీపంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ముండ్రువారిపాలెం ఎస్సీకాలనీకి చెందిన కూలీలు సంతమాగులూరు మండలం అడవిపాలెంలో మిరపకాయలు కోతకు వెళ్ళి ఆటోలో తిరిగి వస్తున్నారు. అదే సమయంలో శావల్యాపురం మండలం బొందిలిపాలెం ఎస్సీకాలనీకి చెందిన రావినూతల అవినాష్, కవలకుంట కొండయ్య, గొల్లపూడి బాబు ద్విచక్ర వాహనంపై కారుమంచికి వెళుతున్నారు. కారుమంచి సమీపంలోని నాలుగురోడ్ల కూడలి వద్దకు రాగానే ద్విచక్రవాహనం, ఆటో ఢీకొనడంతో ఆటో రోడ్డుపై బోల్తా పడింది. ఆటోలోనున్న ముండ్రువారిపాలేనికి చెందిన దూపాటి ఎలీషా(14) అక్కడికక్కడే మృతి చెందగా ఆటో డ్రైవర్ అమృతపూడి మరియబాబు, ఆటోలోనున్న గుడిపాటి అంజయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్రవాహనంపై ఉన్న రావినూతల అవినాష్‌కు కాలు విరిగింది. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్‌రావు, ఎస్ఐ చల్లా సురేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమర్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

88,660 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 95,529 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 88,660 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 60,263 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	18000
నెంబరు. 5	9000	15000
273	9000	12000
341	9000	16000
4884	9000	14000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20000
బ్యాడిగి	8000	16000
దేవనూరు డీలక్స్	8500	16000
తెల్లకాయలు	5000	11000



మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ముస్లిం రిజర్వేషన్‌లకు చంద్రబాబు, పవనే రక్ష

● ఎన్ఆర్‌సీ, సీఏఏకి పార్లమెంట్‌లో ఆమోదం తెలిపింది ఎవరు?
● వైసీపీ దుష్ప్రచారాలను నమ్మొద్దు..
● ఆత్మీయ సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్30: రాష్ట్రంలో ముస్లిలకు ఉన్న 4శాతం రిజర్వేషన్‌లకు చంద్రబాబు, పవన్ కల్యాణే పెద్ద రక్ష అని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఎంఎస్ గార్డెన్స్‌లో జరిగిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. వైసీపీ దుష్ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎంతోకాలంగా తెలుగుదేశం పార్టీతో కలసి సాగుతున్న ముస్లిం మైనార్టీల్లో ఉన్న అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం తమపై ఉందన్నారు. బీజేపీతో రిజర్వేషన్‌ల రద్దు, క్రైస్తవ ముస్లిం ప్రార్థన స్థలాలకు ముప్పు, మైనార్టీలకు రక్షణ ఉండదని అబద్ధపు ప్రచారాలు చేస్తున్న వైసీపీ ఐదు సంవత్సరాలుగా ఎవరితో కలసి నడిసిందో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. భారతీయ సమాజంలో ముస్లింలు, క్రైస్తవులు అంతర్భాగం అన్న ఆయన వారి ప్రయోజనాలకు ఎవ్వరూ విఘాతం కలిగించలేరన్నారు. ఎన్ఆర్‌సీ, సీఏఏకి పార్లమెంట్‌లో ఎవరు ఆమోదం తెలిపారో సమాధానం చెప్పాలన్నారు. లౌకిక భావన, సామస్య పూర్వక వాతావరణం ముందు తమకు పదవులు గడ్డిపూసతో సమానం అని స్పష్టం చేశారు. ముస్లిం మైనార్టీలు, దళిత క్రైస్తవుల జోలికి ఎవరు వచ్చినా తమ పదవులతో పాటు చంద్రబాబు కూడా ఆపదవిలో నిమిషం కూడా కొనసాగరన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ వైసీపీలో అవమానాలు, దొంగచాటు వ్యవహారాలు తప్పా మరేమి లేవన్నారు. నాఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంటూనే జగన్ వారినే నిలువునా మోసం చేశారన్నారు. ఈ ఐదేళ్ల జగన్‌రెడ్డి తన కేసుల కోసమో, జైలుకు వెళ్ళకుండా ఉండటానికో బీజేపీ బంధాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ముస్లింలు ఎవ్వరూ ఈ ఫేక్ వీడియోలను నమ్మవద్దని, రిజర్వేషన్‌లు మార్చబోమని బీజేపీ పెద్దలంతా చెప్పిన విషయాన్ని గమనించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, ముస్లిం మైనార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేయండి'

● గుంటూరు కలెక్టర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు
● అమరావతి భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణపై పిల్

అమరావతి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి ప్రాంతంలో భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరిస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 28న గుంటూరు జిల్లా కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య ఉపాధ్యక్షుడు ఉప్పలపాటి సాంబశివరావు, రాజధాని రైతు పరిరక్షణ సమితి జాయింట్ సెక్రటరీ ధనేకుల రామారావు ఈ పిల్‌ను దాఖలు చేశారు. అధికార దుర్వినియోగం చేస్తూ దురుద్దేశపూర్వకంగా కలెక్టర్ జారీ చేసిన నోటిఫికేషన్‌ను చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు, సీఆర్డీయే చట్టం, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనలకు కలెక్టర్ నిర్ణయం విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజధాని అమరావతి నగరాన్ని ధ్వంసం చేయాలనే ఏకైక లక్ష్యంతో భూసేకరణ ప్రక్రియను ఉపసంహరించారని ఆరోపించారు. కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్ అమలును నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకుంటే రైతులకు పూడ్చుకోలేని నష్టం జరుగుతుందన్నారు. కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరారు. 'కలెక్టర్ ఉత్తర్వులతో రాజధాని ప్రాంతంలో అక్కడక్కడ వ్యవసాయ భూములు మిగిలిపోతాయి. అమరావతి నగరం అభివృద్ధికి అవరోధం కలుగుతుంది. ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్‌కు మార్పులు చేస్తే రైతుల హక్కులకు భంగం వాటిల్లుతుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలని ధర్మాసనం తీర్పు ఇచ్చింది. భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లాలే గానీ దానిని ఉపసంహరించడానికి వీల్లేదు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయండి' అని పిటిషన్‌లో కోరారు. వ్యక్తిగత హోదాలో సీఎం జగన్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మితో పాటు సీఎస్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీసీఆర్డీఏ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, గుంటూరు జిల్లా కలెక్టర్‌ను ప్రతివాదులుగా చేర్చారు.


దీక్షలో పాల్గొన్న శ్రీ లక్ష్మీ, సంఘీబావం తెలుపుతున్న దళిత నాయకులు

బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

● 4వ రోజుకు చేరిన శ్రీ లక్ష్మీ నిరాహార దీక్ష

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 30: స్థానిక వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, అగడాలకు గురైన బాధితులందరికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు కోవూరి శ్రీలక్ష్మి స్పష్టం చేశారు. గుంటూరు, స్వర్ణభారతి నగర్‌లోని ఆమె నివాసంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్వర్ణభారతి నగర్, కృష్ణతులసి నగర్, మిషన్ ఫారమ్ ఇతర ప్రాంతాల్లో పేదల స్థలాలు, ప్రభుత్వం ఇచ్చిన నివాసాలను అక్రమించుకున్నారని ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై ఉన్నాతాధికారులకు, పాలకులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. న్యాయం జరిగే వరకు దీక్షలోనే ఉంటానని స్పష్టం చేశారు. దీక్షలకు సీనియర్ న్యాయవాది చందోలు శోభారాణి, జనం పార్టీ నాయకులు కె.ఆనందబాబు, పిల్లి రాంబాబు, చల్లా రత్నంరాజు, బండి అమర్ తదితరులు మద్దతు తెలిపారు.

రుణాలు ఇప్పిస్తామని మోసం

● పోలీసుల అదుపులో సైబర్ నేరగాడు

తెనాలి క్రైం, ఏప్రిల్ 30: పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేరుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిని త్రీటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ బారి లోన్‌యాప్ ద్వారా అధిక మొత్తాల్లో రుణాలు ఇప్పిస్తానని చెప్పి మోసాలకు పాల్పడుతున్నాడు. తెనాలి పాండురంగ పేటకు చెందిన ఏడుకొండలకు లోన్ యాప్ ద్వారా రూ.3లక్షలు ఇప్పిస్తానని లోన్ యాప్‌లో అకౌంట్ ఓపెన్ చేయించాడు. ఆ లోన్ యాప్‌లో ఏడకొండలు పేరు మీద కొంత నగదు జమ జరిగింది. అది తిరిగి వారికే పంపిస్తే ఇంకా అధిక మొత్తంలో లోను వస్తుందని చెప్పి ఆ వచ్చిన లోన్‌ను షేక్ అబ్దుల్‌బారి తన అకౌంట్‌కి బదలాయించుకున్నాడు. ఈ విధంగా లక్షా పదహారు వేలు మోసం చేశాడు. ఇది గుర్తించిన ఏడుకొండలు త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	140, 149,160
చికెన్ విత్ స్కిన్	268.00
చికెన్ స్కిన్ లెస్	278.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారితో జూలకంటి బ్రహ్మారెడ్డి

కూటమి మేనిఫెస్టోకు తిరుగులేదు..

● ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి పెద్ద పీట

● మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్, ఏప్రిల్ 30: ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు ఆంధ్రప్రదేశ్ అగ్రపథంలో దూసుకుపోతుందని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్డీఏ కూటమి అధ్వర్యాన ఆవిష్కరించిన మేనిఫేస్టోపై ఆయన మాట్లాడారు. ప్రజాగళం పేరుతో రూపొందించిన మేనిఫేస్టో ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. యువత సంక్షేమం పేరుతో మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీ రక్షణ చట్టం, బీసీ సబ్ ప్లాన్ ద్వారా వారికి కేటాయించిన నిధులు వారి సంక్షేమానికి వినియోగించడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనార్టీలకు, ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లు నిండిన వారికి సామాజిక పింఛన్ అందిస్తామనడం హర్షణీయమన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని, మహిళలకు సూపర్ 6 పథకాలు ప్రజలు మన్ననలు పొందుతాయన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

పట్టణంలోని 21వ వార్డు లింగాయత్‌ల సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాలు గాజుల చిన వీరాంజనేయులు ఆధ్వర్యాన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పట్టణంలోని బురుజు సెంటర్లో మంగళవారం ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో మాజీ కౌన్సిలర్ అచ్చా సాంబశివరావు, మధు, మహేష్, పాలెంకయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, అడిక కోటేశ్వరరావు, ఆకుల శ్రీశైలం తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, యెనుముల కేశవరెడ్డి, కంభంపాటి చంటి, కోటేశ్వరరావు, శ్రీనివాస్ యాదవ్, నట్టువ రవి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న జూలకంటి బ్రహ్మారెడ్డి

అభివృద్ధికి, అరాచకానికి మధ్య పోరాటం

● మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి

వెల్దుర్తి, ఏప్రిల్ 30: అభివృద్ధికి, అరాచకానికి మధ్య పోరాటం ఈ ఎన్నికలు అని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మండలంలోని గొట్టిపాళ్ల, గంగలకుంటలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ అంటే అభివృద్ధి.. వైసీపీ అంటే అరాచకానికి అడ్డాగా మారిందన్నారు. ఇందుకు గొట్టిపాళ్ల నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో కోట్లాది రూపాయలతో జరిగిన అభివృద్ధి మినహా ఎమ్మెల్యే పీఆర్కే ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. దోచుకోవడం.. దాచుకోవడం తప్ప పిన్నెల్లి సోదరులకు నియోజకవర్గంను అభివృద్ధి చేయాలనే ఆలోచన లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన రూ. లక్ష కోట్లను దారి మళ్లించి వారి అభివృద్ధికి నిరోధకులుగా వైసీపీ మారిందన్నారు. చిన్న చిన్న విషయాలకే పోలీస్‌స్టేషన్ వరకు తీసుకెళ్లి పోలీసులతో హింసించి గ్రామాలు వదిలేలా చేసి పోలాలు బీళ్లుగా మార్చారన్నారు. మా తల్లి దుర్గాంబ హయాంలో జెర్రివాగుకు అనుమతుల తెచ్చి పూర్తి చేశామన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వరికపూడిశెలకు పూర్తి అనుమతులు తెచ్చారని, కూటమి అధికారంలోకి రాగానే వరికపూడిశెలను ఏడాదిలో పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్షోభంలో ఉన్నారని, దీని నివారణకు మేనిఫేస్టో రూపొందించారని అన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

బంగారుపెంటకు చెందిన 15 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. బ్రహ్మారెడ్డి వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, కల్లెం రామాంజిరెడ్డి, ఫులుసు శివారెడ్డి, మధుసూదన్‌యాదవ్, వజ్రం నాయక్, రెడ్యానాయక్, కుమార్, సామినేని సిద్ధయ్య, పంగా శ్రీను, పిచ్చయ్య, గజ్జలయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మారెడ్డి నివాసంలో వెల్దుర్తి గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఫులుసు రామిరెడ్డిలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరితో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరందరికి బ్రహ్మారెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రెంటచింతల: సోమవారం అర్ధరాత్రి వరకు మంచికల్లులో బ్రహ్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. 2021 ఫిబ్రవరి 17న జరిగిన ఎన్నికల్లో ప్రత్యక్షంగా గెలిచిన పాలువాయి సర్పంచ్ మందలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి కుమారుడు హనిమిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కోటిరెడ్డి తదితరులు టీడీపీలో చేరారు.

శాంతి భద్రతలపై కఠినంగా వ్యవహరించండి

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్

మాచర్ల రూరల్, ఏప్రిల్ 30: ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలపై కఠినంగా వ్యవహరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ సూచించారు. పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన పోలీస్ సిబ్బందితో సమావేశమయ్యారు. చిన్న ఘర్షణ జరిగినా వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులను బైండోవర్ చేయాలన్నారు. గతంలో పోలింగ్ సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు విస్తృతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గురజాల డీఎస్పీ పల్లపురాజు, సీఐలు సురేష్, శరత్‌బాబు, చిన మల్లయ్య, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రజకుల అభివృద్ధి సాధ్యం

దాచేపల్లి, ఏప్రిల్ 30: టీడీపీతోనే రజకుల అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య తెలిపారు. మంగళవారం దాచేపల్లి టీడీపీ కార్యాలయంలో రజక సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు టీడీపీ చర్యలు చేపడుతుందని వివరించారు. రజకులంతా ఐక్యంగా ఉండి నిలిచి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా యరపతినేని శ్రీనివాసరావు, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు. సమావేశంలో మహిళా నాయకురాలు పొదర్తి రాజేశ్వరి, గరికపాటి శివప్రసాద్, కొమ్మరాజు లక్ష్మయ్య, మక్కెన అమరకృష్ణ, గరికపాటి పకీరయ్య, పొట్టిసిరి శంకరరావు, గడతరపు శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, పుల్లారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు

యరపతినేని సమక్షంలో టీడీపీలోకి చేరికలు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 30: గురజాల నియోజకవర్గంలో వైసీపీని వీడి టీడీపీలో చేరికల పరంపర కొనసాగుతూనే వుంది. మంగళవారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో గురజాల మండలం గోగులపాడు గ్రామానికి చెందిన ఎస్సీ, బీసీ, ఓసి సామాజికవర్గాలకు చెందిన 40 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. వారందరికీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రెడ్డి సామాజికవర్గం నుండి ముత్తన లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, అమర కోటిరెడ్డి, సైదురెడ్డి, మరికొందరు, ఎస్సీ సామాజికవర్గం నుండి ఇంజమూరి సాగర్, దాను, మరికొందరు, బీసీ సామాజికవర్గం నుండి నల్లబోతుల అనిల్, మల్లా లక్ష్మయ్య, నల్లబోతుల శ్రీను, మరికొందరితో పాటు ఎస్టీ సామాజికవర్గానికి చెందిన రమావత్ శ్రీకాంత్, యాగసిరి దుర్గాప్రసాద్, మరికొందరు వున్నారు. పులుకూరి కాంతారావు, కొత్తూరి శివనాగు, మాదుగల శ్యామ్, గడిపూడి చెన్నయ్య, బత్తుల మల్లారెడ్డి, శివారెడ్డి, తదితరులున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే అజెండా..

● 2019 నుంచి ఇప్పటి వరకు వాటి జాడేలేదు

● ఎక్కడ చూసినా సమస్యలు.. ముందుకు సాగని పనులు

● యరపతినేని గెలుపునకు అవే బాటలు..



గురజాల నియోజకవర్గం చిత్రం



యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఏప్రిల్30: గురజాల నియోజకవర్గ ప్రజలు ఆది నుంచి అభివృద్ధి కాముకులు. సంక్షేమం అందిస్తూనే అభివృద్ధికి పట్టం కట్టాలన్నది గురజాల ప్రజల ఆలోచన. గడిచిన ఐదేళ్లలో గురజాల నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా పడకేసింది. గ్రామాల్లో కనీసం మౌలిక వసతులు సైతం కరువయ్యాయి. మొదలు పెట్టిన ఒకటి, అర అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ఈప్రభావం ప్రస్తుత ఎన్నికలలో బాగా కనిపిస్తుంది. ప్రతిపక్ష పార్టీనేత యరపతినేని శ్రీనివాసరావు గ్రామాలలో ప్రచారానికి వెళ్లినప్పుడు ఆ ప్రాంత ప్రజలు అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఆవేదన చెందు తున్నారు. మంచి అయినా, చెడు అయినా అధికార పార్టీ నేతలు తమను పట్టించుకోలేదంటూ కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. 2014 నుండి 2019 వరకు యరపతినేని శ్రీనివాసరావు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు ప్రస్తుత పాలకుల పాపాలే, రేపు యరపతినేని గెలుపుకు బాటలు వేయనున్నాయి.

మూడు దశాబ్దాలు.. ఎన్నికల్లో ఏడు సారు పోటీ.. కొన్నిసార్లు గెలుపు.. కొన్నిసార్లు ఓటమి.. అయినా ఏనాడు ఆయన గురజాల నియోజకవర్గాన్ని వదల్లేదు.. గెలుపు ఓటములలో తనకు అండగా నిలబడిన ప్రజలకు దూరంగా వెళ్లలేదు. అధికారం వున్నా లేకున్నా అయనది ఒకటే బాణి. అతనే మంచికల్లు శ్రీనన్నగా యరపతినేని శ్రీనివాసరావును గురజాల ప్రజలు ఆప్యాయంగా పిలుచుకుంటుంటారు. ఏ అవసరం అంటూ వచ్చినవారిని ఒట్టిచేతులతో పంపరు. చాలకపోతే మళ్లీరమ్మని చెప్పకుండా ఉండరు. చూడటానికి కొంచెం రఫ్‌గా వున్నా మనసు మాత్రం వెన్న. అందుకే ప్రతి ఇంట్లోని గర్భిణీని తన ఇంటి ఆడబిడ్డ అనుకున్నారు. ప్రతి ఆడపడుచును తన ఇంటి ఆడబిడ్డగా అనుకున్నారు. ప్రతి అమ్మ నాన్నను తన తల్లిదండ్రులుగానే భావించారు. 2017-18 సంవత్సరాల్లో గురజాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వేడుకగా జరిపిన సీమంతాలు, షష్టిపూర్తి మహోత్సవాలు, పసుపుకుంకుమ కార్యక్రమాలు ఇప్పుడు గురజాల ప్రజల మదిలో మెదులుతున్నాయి. ఇప్పుడు గురజాల నియోజకవర్గ చూపు అంతా గత 30 ఏళ్లుగా అధికారంలో వున్నా లేకున్నా గురజాల ప్రజలే తమ కుటుంబసభ్యులుగా భావించే నేతపైనే వుంది. తానుచేసిన మంచే తనకు శ్రీరామరక్ష అన్నట్టుగా 2017-18 మధ్య కాలంలో నియోజకవర్గంలో గ్రామగ్రామాన, పట్టణాలలో ఒక పండుగలా జరిపిన కార్యక్రమాలే మళ్లీ ఆ నేతకు పట్టం కట్టనున్నట్లు తాజా సర్వేలో తేలింది.

ఎన్నికల ప్రక్రియ ఆరంభమయ్యాక జరిగిన తాజా సమీకరణాలు గురజాలలో టీడీపీ గెలుపునకు యరపతినేని బాటలు వేసినట్లు సర్వేలలో తేటతెల్లమైంది. ఏ కష్టమొచ్చినా నేనున్నాననే భరోసా ఆ నేతకే చెల్లుతుంది. సమస్య చెప్పేందుకు వెళ్తే సావదానంగా వినడం ఆయనకు అలవాటు. ఆయ నను కలిసేందుకు వచ్చిన వారెవరైనా భోజనం తినకుండా వెళ్లనీయడనే గురజాల ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటుంటారు. పేద విద్యార్థుల ఉన్నత చదువు లకు, అనారోగ్యంతో బాధప డుతున్న ఎందరికో చెప్పకనే చేతికి అందినంత ఇచ్చే అలవాటు ఆ నాయకుడికే చెల్లుతుందంటూ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహి ళలు చెప్పుకుంటుంటారు. ఆపద అని వచ్చిన ఏ ఒక్కరిని నిరాశతో పంపరనే నమ్మకం గురజాల ప్రజలలో ఇప్పటికీ బలంగా వుంది. 2014-19 మధ్యకాలంలో రూ.3,200 కోటకుపైగా నిధులతో గురజాలను అభివృద్ధి చేసి రోల్ మోడల్‌గా చూపారు. కృష్ణ పుష్కరాల సమయంలో ప్రతి ఘాట్ లోనూ నిత్యపూజలు, నిరంతరం నిత్యాన్నదానాలు చేయించటం మరెవరికీ సాధ్యంకాదనే నమ్మకం గురజాల ప్రజలలో బలంగా ఉంది. అయ్యప్ప పడిపూజ చేసినా, ఇంట్లో శుభ కార్యం జరిపినా, నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబమేనంటూ అన్నింటికీ ప్రతి ఒక్కరికి పిలుపునివ్వడం అన్నివర్గాల ప్రజలు నేటికి మర్చిపోలేని తీపిగుర్తుగా భావిస్తారు. రానున్న ఎన్నికల్లో గురజాల నుండి యరపతినేని గెలుపుకోసం కనపడని సైన్యం (యరపతినేనితో సహాయం పొందినవారంతా) పనిచేస్తుంది. వైసీపీ ఎమ్మెల్సీగా వున్న బీసీ సామాజికవర్గ నేత జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరడం, గురజాల నియోజకవర్గంలోని బీసీ, యాదవ సామాజికవర్గాలలో ముఖ్యనేతలను జంగా కృష్ణమూర్తి కలుపుకోవడంతో యరపతినేని గెలుపుకు సునాయాసంగా బాటలు పడ్డాయి.

ఒక్క ఛాన్స్‌కే విధ్వంసం సృష్టించాడు..

● పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్

● ముమ్మరంగా ఎన్నికల ప్రచారం..

బెల్లంకొండ, ఏప్రిల్ 30 : ఒక్క అవకాశమని ఇవ్వండని ప్రజలను మన్నించి అధికారంలోకి జగన్‌రెడ్డి అనంతరం తన విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని పెదకూరపాడు కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ఆరోపించాడు. మంగళవారం మండలంలోని పాపాయపాలెం గ్రామంలో గుంటూరు మిర్చియార్డు మాజీచైర్మన్ వెన్నా సాంబశివా రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని మహాలక్ష్మమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి చేతకాని పాలనతో రాష్ట్రం రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అభివృద్ధిలో 30 ఏళ్లు వెనుకబడి పోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఇసుక మాఫియాకు తెగబడి రూ.కోట్లు దోచుకుంటున్నాడని విమర్శించారు. ఈఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదేళ్లపాటు మీకు సేవకుడిగా ఉంటానన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను, బీసీ డిక్లరేషన్ గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, లక్ష్మీనారాయణ, గుంజా గంగారావు, సర్పంచ్ జ్యోతి సముద్రం, అక్కుల వెంకట



టీడీపీలో చేరిన బెల్లంకొండ మండలం, వన్నాయపాలెం గ్రామస్థులు



పాపాయపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న భాష్యం ప్రవీణ్

రామిరెడ్డి, ఓర్సు ప్రసాదు, వెంకటరావు, మాజీ సర్పంచ్ బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఓర్సు రాంబాబు, గుడిసె కొండయ్య, గొట్టం రమణ, శ్రీనివాసరావు, మేకం శ్రీరామ్మూర్తి, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

అచ్చంపేట: మండలంలోని పెదపాలెం గ్రామంలో టీడీపీ నేత పాటిబండ్ల బాపిరాజు ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భాష్యం ప్రవీణ్ సమక్షంలో బెల్లంకొండ మండలం వన్నాయపాలెం గ్రామంలోని వైసీపీకి చెందిన ఎస్సీలు, బీసీలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. భాష్యం ప్రవీణ్ వారందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గ్రామసర్పంచ్ మేకల వెంకటస్వామి ఆధ్వర్యంలో 40 కుటుంబాలవారు, 400 మంది ఓటర్లు టీడీపీలో చేరారు. వారిలో మేకల సోమయ్య వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూండేవాడు.

అచ్చంపేటలో టీడీపీ ముమ్మర ప్రచారం ..

అచ్చంపేటలోని ఎన్‌టీఆర్ విగ్రహ సమీపంలో, బీసీ, ఎస్టీ కాలనీల్లో మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, వెనిగండ్ల కోటయ్య, ఎస్‌కే కాసుల, బత్తుల శ్రీనివాసరావు, రాయిడి సాంబశివుడు, తిరువాయిపాటి ఆంజనేయులు, యడ్లపల్లి బుచ్చిబాబు, మొక్కపాటి గిరిబాబు, తాళ్ళూరి సుబ్బారావు తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వైసీపీ పాలనలో మన ఆస్తులకు భద్రత లేదు

● ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో యరపతినేని

దాచేపల్లి, ఏప్రిల్ 30: వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టతో మన ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని గురజాల నియోజకవర్గ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం దాచేపల్లి నారాయణపురంలోని నాగిరెడ్డి కల్యాణ మండపంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యరపతినేని శ్రీనివాసరావు హాజరై ప్రసంగించారు. దాచేపల్లిలో గుండా రామాంజనేయులు, చిట్టిప్రోలు రఘు, మరికొందరి ఆస్తులను ఆక్రమించుకోవడం, అమ్ముకోవడం సర్వసాదారణంగా మారిందని, ఇంతటి దుర్మార్గమైన పరిపాలన నుంచి మనం బయట పడాలంటే మనమంతా టీడీపీని గెలిపించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. గత ఐదేళ్లలో సీఎం కొణిజేటి రోశయ్యకు నివాళులర్పించడానికి కూడా ఈ ప్రభుత్వ పెద్దలకు తీరిక లేకుండా పోయిందన్నారు. మన ఆస్తులకు రక్షణ కావాలన్నా, రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి సాధించాలన్నా టీడీపీని గెలిపించుకోవడం అత్యవసరమన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల కోట్లు అప్పులు చేసి ఒక్కో తలపై రూ.2 లక్షల అప్పు మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా చేయాల్సిన అవసరం వుందన్నారు. అనంతరం పదవ



ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న యరపతినేని

తరగతిలో 566 మార్కులు సాధించిన కలవల శ్రేయంత్, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన కరాలపాటి శరణ్య, ఆతుకూరి వర్షిణిలకు యరపతినేని శ్రీనివాసరావు శాలు వాలు కప్పి సన్మానించారు. దాచేపల్లిలో మహిళలు ధ్యాన మందిరం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.

ఈ సమావేశానికి మాశెట్టి బుజ్జి అధ్యక్షత వహించారు. మాశెట్టి పుల్లారావు, దేవరశెట్టి రమేష్, తవ్వా శ్రీనివాసరావు, వల్లంబొట్ల అమర్, ఆతుకూరి బుచ్చేశ్వరరావు, కౌన్సిలర్ బాదం నరసింహారావు, చిట్టిప్రోలు లోకేశ్వరరావు, పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సుబ్బారావు, ఆతుకూరి ఆంజనేయులు, తదితరులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.


తాగునీటి కష్టాలు..

● బోరుకి విద్యుత్ మోటారు ఏర్పాటు చేసుకున్న స్థానికులు

● వైసీపీ నేతల ఫిర్యాదుతో తొలగించిన అధికారులు

● ఆందోళనకు దిగిన మహిళలు..

బెల్లంకొండ, ఏప్రిల్ 30: మండల కేంద్రమైన బెల్లంకొండ 3వ వార్డు ప్రజలు రెండు నెలలుగా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈవిషయమై మండల స్థాయి అధికారులకు, పంచాయతీ సెక్రటరీ విన్నవించినా స్పందించిన దాఖలాలు లేవు. దీంతో స్థానికులే చందాలు వేసుకొని ఓ చేతిపంపు బోరులో విద్యుత్ మోటారు ఏర్పాటు చేసుకొని నీటిని వినియోగించుకుంటున్నారు. ఇది ఓర్చుకోలేని వైసీపీ నేతలు కొందరు అధికారులకు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమణయ్య, పంచాయతీ రాజ్ ఏఈ పాపారావు, పంచాయతీ సెక్రటరీ గిరిధర్ కుమార్‌లు ఆ వార్డులోకి వచ్చి, స్థానికులపై ఆగ్రహం వ్యక్తంచేసి మోటరుకు ఉన్న విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు. స్థానికులు మాట్లాడుతూ.. రెండు నెలల నుంచి తాగేందుకు నీరు లేదని



ప్రజలతో వాగ్వాదానికి దిగుతున్న మండల స్థాయి అధికారులు

ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోని అధికారులు, వైసీపీ నేతల ఫిర్యాదు నిమిషాల్లో వచ్చి, మోటరు విద్యుత్ కనెక్షన్‌ను తొలగించడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ, ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, సర్పంచ్ జ్యోతి సముద్రం ఘటనా స్థలానికి చేరుకొని అధికారుల తీరుని తప్పుపట్టారు. ఈ వార్డులో ఎక్కువ మంది టీడీపీ సానుభూతి పరులు ఉన్నారనే ఉద్దేశంతోనే అధికార పార్టీ నేతల చెప్పుడు మాటలు విని ఇలాచేయటం సరి కాదన్నారు. ఆ వార్డుకి తాగునీటిని తామందిస్తామని మస్తాన్ షరీఫ్, సర్పంచ్ జ్యోతి సముద్రం చెప్పడంతో స్థానికులు ఆందోళన విరమించారు.



ఎన్నికల ప్రచారంలో కన్నా లక్ష్మీనారాయణ, లావు శ్రీకృష్ణదేవరాయలు

టీడీపీ మేనిఫెస్టో బేష్

● ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీకృష్ణదేవరాయలు, కన్నాలక్ష్మీనారాయణ

రాజుపాలెం, ఏప్రిల్ 30: చంద్రబాబు కూటమి ప్రకటించిన మేనిఫెస్టో అన్నివర్గాల ప్రజల మన్నన పొందుతుందని నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మంగళవారం రాత్రి రాజుపాలెం మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన లావు, కన్నాలకు జగన్ సామాజికవర్గ నేతలతో పాటు అన్నివర్గాల ముఖ్య నేతలు, మహిళల నుండి ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా లావు మాట్లాడుతూ రూ.4 వేల పింఛన్‌ను ఇంటికి తెచ్చిచ్చే చంద్రబాబు కావాలో, నాలుగేళ్ల తర్వాత రూ. 250 పెంచి రూ.3 వేలు ఇచ్చే జగన్ కావాలో అందరూ ఆలోచించాలన్నారు. చంద్రబాబు వస్తేనే ప్రతిఒక్కరికి మేలు జరుగుతుందని, మనందరికి కావలసింది అభివృద్ధే తప్ప అరాచకం కాదన్నారు. తాగు, సాగు నీరు కూడా అందించలేని వైసీపీ నేతలు ఊరూరా మద్యం షాపులు పెట్టారన్నారు. సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు జగన్ ఇచ్చిన 730 హామీలలో 85 శాతం కూడా ఐదేళ్లలో జగన్ నెరవేర్చలేదని, ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌కు రెండోచాన్స్ అడిగే హక్కు లేదన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, శ్రీకృష్ణదేవరాయలును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీని వీడిన మోహన్‌బాబు ..

సత్తెనపల్లి : పట్టణంలోని 24వ వార్డుకు చెందిన మంత్రి అంబటి రాంబాబు ముఖ్య అనుచరుడు తాళ్ళూరి మోహన్‌బాబు మంగళవారం వైసీపీని వీడి తన అనుచరులతో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కన్నా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎలినేడి రామ స్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, చౌట శ్రీనివాసరావు, కొమ్మిశెట్టి సాంబశివరావు, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు

వైసీపీలో సామాజిక న్యాయం ఎక్కడ ఉంది ?

● రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

● నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ జంగా

మాచవరం, ఏప్రిల్ 30: తన సొంత గ్రామమైన దాచేపల్లి మండలం గామాలపాడులో కొబ్బరికాయ కొట్టేందుకు కూడా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అవకాశం ఇవ్వకుండా అవమానాలకు గురిచేశాడని, వైసీపీలో సామాజిక న్యాయం ఎక్కడుందని నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ప్రశ్నించారు. మంగళవారం మాచవరం మండలంలోని దాదాపు 10 గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాచవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్, భావితరాల భవిష్యత్‌ని నిర్ణయించేవని అన్నారు. జగన్ గెలుపుకోసం రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తే చివరకు అవమానాలకు గురిచేశాడని వాపోయారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన నిర్వాకం వల్ల బీసీ కులాలకు ఆత్మగౌరవం లేకుండా పోయిందన్నారు. ఆత్మగౌరవం దెబ్బతినడం వల్లనే టీడీపీలో చేరాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు లేక నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. పల్నాడు ప్రాంతంలో కొద్దో గొప్ప అభివృద్ధి జరిగివుంటే నావల్ల, యరపతినేని వల్లనే జరిగిందన్నారు. మాచవరం మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్, కస్తూర్బా పాఠశాల, వివిధ గ్రామాలకు లింకురోడ్లు వేయించడం జరిగిందని పేర్కొన్నారు. సంపాదనే ధ్యేయంగా కాసు మహేష్‌రెడ్డి పనిచేస్తున్నాడని, ప్రజాప్రతినిధులు అభివృద్ధి చేయకుండా స్వలాభం కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయంటూ కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ దానిలో నిజం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మే 13న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే యరపతినేనికి, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు బడిగుంచల వెంకటేశ్వర్లు, ధనుంజయరెడ్డి, మాజీ జడ్‌పిటిసి భూషణం చెన్నయ్య, యడ్లపల్లి రామారావు, కొల్లి కృష్ణమూర్తి, రామయ్య, కుర్రా కోటయ్య, నరసింహారావు, శౌరిబాబు, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం..

● సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా.. డీఎస్పీ పల్లపురాజు


రెంటచింతల,ఏప్రిల్ 30: 'ఎల్నాడులోని రెండు నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని గురజాల డీఎస్పీ ఏ.పల్లపురాజు తెలిపారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు విఘాతం కలిగించే వారిపై నిఘా పెంచామన్నారు. గ్రామాల్లో పర్యటించి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చులు జారీ చేశామన్నారు. మొత్తం 68సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఫ్యాక్షనిజం, ఆధిపత్య పోరు కలిగిన గ్రామాలను జల్లెడపడతున్నామన్నారు. నేర చరిత్ర కలిగిన 2995 మందిపై బైండోవర్ కేసులు పెట్టామని, అలాగే 704 మంది రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఫ్లాగ్ మార్చ్, నాకా బందీ నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఎన్నికలు జరిగినప్పుడు ఏయే గ్రామాల్లో అశాంతి నెలకొందనే దానిపై సమగ్ర సమాచారం సేకరించామన్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి వివిధ గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారన్నారు. వెబ్ కాస్టింగ్ కూడా ఏర్పాటు చేశామని ఓటర్లు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

కూటమి మేనిఫెస్టోపై హర్షం

సత్తెనపల్లి, ఏప్రిల్ 30 : తెలుగుదేశం, టీడీపీ, బీజేపీ కూటమి మేనిఫెస్టోపై ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పోరేషన్‌కు తగినన్ని నిధులు కేటాయిస్తామని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తామని స్పష్టమైన హామి ఇవ్వటంపై కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టో ఆర్యవైశ్యుల మనోభావాలను గౌరవించేదిగా ఉందన్నారు. ఆర్యవైశ్యులంతా రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమావేశంలో ఆతుకూరి నాగేశ్వరరావు, కొల్లిపర కాశీ విశ్వనాథం, దివ్వెల శ్రీనివాసరావు, మద్ది వెంకటేశ్వరరావు, అన్నా సుమన్, జానకి రామారావు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు స్వాధీనం

బెల్లంకొండ, ఏప్రిల్ 30 : బెల్లంకొండ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం సాయంత్రం స్థానిక ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా బెల్లంకొండ గ్రామ వైసీపీ నేత, వార్డు మెంబరు ఐన వీరమల్లు వద్ద రూ.1.85 లక్షల నగదు ఉన్నట్టు గుర్తించారు. ఆయన వద్ద ఏ రసీదు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకొని సీజ్‌చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



నేడు గుంటూరుకు చంద్రబాబు

- రెండు నియోజకవర్గాల్లో అధినేత రోడ్ షో
- జిన్నాటవర్ సెంటర్లో భారీ బహిరంగ సభ
- చంద్రబాబు సమక్షంలో డిప్యూటీ మేయర్ సజీల చేరిక
- సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్న మూడు పార్టీల నేతలు
- జోరుమీదున్న కూటమి శ్రేణుల్లో మరింత జోష్

గుంటూరు, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంటూరు పర్యటను ఖరారైంది. మే ఒకటి, కార్మిక దినోత్సవం మేడే రోజున ఆయన గుంటూరు నగరంలో చంద్రబాబు ప్రజాగళం యాత్రను కొనసాగించనున్నారు. బాపట్ల జిల్లా చీరాలలో జరిగే ప్రజాగళం సభకు హాజరై అటునుంచి నేరుగా ఆయన గుంటూరు చేరుకుంటారు. నగరంలోని గుంటూరు వెస్టు, ఈస్టు నియోజకవర్గాల్లో ఆయన రోడ్ షో నిర్వహిస్తారు. నగరంలోని జిన్నా టవర్ సెంటర్ వద్ద ఆయన బహిరంగ సభలో పాల్గొంటారు.

విస్తృత ఏర్పాట్లు

చంద్రబాబు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. రెండు నియోజకవర్గాల్లో రోడ్‌షో, బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి గుంటూరు పార్లమెంటు, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థులు, జిల్లా నేతలు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో ఆదివారం సన్నాహక సభ జరగగా, మంగళవారం మరోమారు నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రజాగళం సభ నిర్వహణ పరిశీలకుడిగా హాజరయ్యారు. పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు, పశ్చిమ అభ్యర్థులు మొహమ్మద్ నసీర్, గల్లా మాధవి, పోతినేని శ్రీనివాసరావు, డేగల ప్రభాకర్, కనపర్తి శ్రీనివాసరావు తదితర ముఖ్యనాయకులు ఏర్పాట్లపై సమీక్షించారు.

నగరంలో రోడ్ షో.. బహిరంగ సభ

చీరాల నుంచి హెలికాప్టర్ ద్వారా ముందుగా గుంటూ రులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుంచి కొరిటెపాడు బీఎస్ఎన్ఎల్ ఆఫీసుకు చేరుకుని అక్కడ నుంచి చంద్రబాబు రోడ్‌షో నిర్వహించను న్నారు. గుంటూరు లాడ్జిసెంటర్, శంకర్ విలాస్, హిందూ కాలేజీ సెంటర్ల మీదుగా జిన్నా టవర్ సెంటర్ చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడతారు. ఈ సభకు మూడు పార్టీల శ్రేణులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం వుండడంతో పార్టీ నేతలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

జోరుమీదున్న కూటమి..

జిల్లాలో టీడీపీ దూకుడుగా ముందుకు సాగుతోంది. ఎన్నికల కోడ్ వచ్చింది మొదలు రోజువారీ చేరికలతో దూసుకుపోతోంది. ఈ క్రమంలో చంద్రబాబు పర్యటన పార్టీ శ్రేణుల్లో మరింత జోరుగా సాగుతోంది. క్షేత్రస్థాయి లో పనిచేస్తున్న టీడీపీ-జనసేన- బీజేపీ శ్రేణులకు చంద్రబాబు పర్యటన ఉత్సాహాన్ని ఇవ్వనుంది. కాగా ఇప్పటికే జిల్లాలోని వందలమంది అధికార వైసీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేల చేరికతో టీడీపీ కళకళలాడుతోంది. ఈ క్రమంలో బుధవారం జరిగే చంద్రబాబు బహిరంగ సభలో గుంటూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ఆమె తండ్రి షేక్ షౌకత్‌లు టీడీపీలో చేరడం దాదాపుగా ఖరారయింది. టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గ సమావేశానికి వారిరువురు హాజరయ్యారు. పెమ్మసాని, నసీర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీకి షాక్

- గుంటూరు డిప్యూటీ మేయర్ సజీల వైసీపీకి రాజీనామా
- ఇప్పటికే ఆరుగురు వైసీపీ కార్పొరేటర్‌లు టీడీపీలోకి...
- ఇదే బాటలో మరికొంతమందంటున్న టీడీపీ నేతలు
- కార్పొరేటర్లపై నిఘా పెడుతున్న వైసీపీ నేతలు

గుంటూరు, ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికలకు ముందే అధికార వైసీపీకి షాక్‌ల మీద షాక్‌లు కొడుతున్నాయి. మొన్నటివరకు ఆ పార్టీలో కీలకంగా వ్యవహరించిన పలువురు నేతలు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. ఇప్పటికే నగరానికి చెందిన ఆరుగురు కార్పొరేటర్‌లు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా తాజాగా డిప్యూటీ మేయర్ షేక్ సజీల, ఆమె తండ్రి వైసీపీ నాయకుడు షేక్ షౌకత్‌లు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. వారిద్దరూ టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి బుధవారం మాజీ సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో కీలకనేత, మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని ఇటీవల యువనేత నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయన గత రెండు ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం కృషి చే శారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే సుభానితో పాటు తనయుడు మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్‌తో పాటు వైసీపీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు ఖాజామొహిద్దీన్ చిష్టీ, షేక్ మీరావలి, వేముల జ్యోతిలు చేరారు. అలానే పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ నుంచి జంప్ చేసేవారు ఎవరూ లేరనుకున్న వైసీపీ నేతలకు కూడా ముగ్గురు కార్పొరేటర్ల ఝలక్ ఇచ్చారు. ఇటీవల టీడీపీలో చేరిన మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ వెంట వైసీపీ కార్పొరేటర్ శ్రీవల్లి కూడా వెళ్ళారు. అనంతరం 23వ డివిజన్ కార్పొరేటర్ సాధు ఉమామహేశ్వరి, భర్త రాజేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ హనుమాయమ్మ వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఇటీవల టీడీపీ యువనేత నారా లోకేశ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

మరి కొంతమంది..

కాగా నగరంలో వైసీపీకి చెందిన కీలకనేతలు టీడీపీలో చేరే పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే ఆరుగురు కార్పొరేటర్‌లు టీడీపీలోకి వెళ్ళిన విషయం తెలిసిందే. టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు గుంటూరు తూర్పు, పశ్చిమ టీడీపీ అభ్యర్థులు ఎండీ నసీర్ అహ్మద్, గల్లా మాధవిలు ఇంటింటికి ప్రచారంతో పాటు మరోవైపు టీడీపీలో చేరికలపై ప్రత్యేక దృష్టి సారించారు. తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల నుంచి మరికొంత మంది వైసీపీ కార్పొరేటర్‌లు తమకు టచ్‌లో ఉన్నారని, త్వరలోనే చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు.

వైసీపీ కార్పొరేటర్‌లపై నిఘా

నగరంలో ఆరుగురు అధికార పార్టీ కార్పొరేటర్లు టీడీపీలోకి వెళ్ళటంపై ఆ పార్టీ అధిష్ఠాన పెద్దలు కార్పొరేటర్‌లపై నిఘా పెట్టారు. ఏ కార్పొరేటర్లు పార్టీని వీడేలా ఉన్నారు, ఏం ఆశించి, ఎందుకు వెళుతున్నారు.. వంటి వివరాలు సేకరిస్తూ కార్పొరేటర్ల కదలికలపై ఆరా తీస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కొన్ని బృందాలను రంగంలోకి దించినట్లు పార్టీ వర్గాల సమాచారం.


పెమ్మసాని చంద్రశేఖర్, నసీర్‌లతో చర్చిస్తున్న డిప్యూటీ మేయర్ షేక్ సజీల, షేక్ షౌకత్

చేనేత, స్వర్ణకార వృత్తులకు పూర్వవైభవం

- నారా బ్రాహ్మణి


మంగళగిరి ఆటోనగర్‌లో పచ్చళ్ల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకుంటున్న బ్రాహ్మణి

మంగళగిరి సిటీ, ఏప్రిల్30: మంగళగిరిలో ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన చేనేత, స్వర్ణకార వృత్తులకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు నారా లోకేశ్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని నారా బ్రాహ్మణి అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్ తరపున మంగళగిరి పట్టణంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ వర్గాల ప్రజలను కలుసుకుని వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. తొలుత మంగళగిరి ఆటోనగర్‌లోని విజయ పికెల్స్‌ను సందర్శించారు. పచ్చళ్ల తయారీ కేంద్రంలోని మహిళా కార్మికులతో కలిసి ఆవకాయ పచ్చడిని కలిపారు. కొత్త ఆవకాయ పచ్చడిని రుచిచూచి, చిన్నప్పుడు అమ్మ పెట్టిన ఆవకాయను గుర్తుచేసుకున్నారు. చిరువ్యాపారులు తమ కాళ్లపై తాము నిలబడి ఉపాధి పొందేలా ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పారు. అక్కడి నుంచి మంగళగిరి షరాబ్ బజారుకు విచ్చేశారు. చెరుకు రసం అమ్మే మహిళతో మాట్లాడి చెరుకు రసం తాగారు. తనకు సొంత ఇల్లు లేదని, లోకేశ్‌కు చెప్పి ఇల్లు ఇప్పించాలని ఆ మహిళ కోరగా.. తప్పకుండా సొంతింటి కల నెరవేరుస్తామని బ్రాహ్మణి భరోసా ఇచ్చారు. షరాబ్ బజారులో బంగారు ఆభరణాల తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఆభరణాల తయారీ విధానం, వ్యాపారాలు సాగుతున్న తీరు, సరికొత్త మోడళ్లను గురించి వాకబు చేశారు. ఓ జ్యూయలరీ షాపులో జుమ్కీలు కొనుగోలు చేశారు. లోకేశ్‌ను గెలిపించుకోవడం ద్వారా మంగళగిరిని గోల్డెన్ హబ్‌గా తయారు చేసుకుందామని స్వర్ణకారులకు బ్రాహ్మణి విజ్ఞప్తి చేశారు. షరాబ్ బజారు నుంచి కాలినడకన తెనాలి రోడ్డును చేరుకుని పలు వస్త్ర దుకాణాలను సందర్శించారు. వస్త్ర ఉత్పత్తి, నూతన డిజైన్లు, వ్యాపారాలు సాగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. 2014-19 మధ్యన చంద్రబాబు పాలనలో అమరావతికి వచ్చి వెళ్లే వారితో మంగళగిరిలో వ్యాపారాలు బాగా సాగాయని, గడిచిన అయిదేళ్లలో వ్యాపారాలు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు చేనేత వస్త్ర వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు అన్ని విధాలుగా తోడ్పాటునందించేందుకు నారా లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని బ్రాహ్మణి తెలిపారు. ఎన్నికల తరువాత లోకేశ్‌తో కలిసి మంగళగిరిలో పర్యటిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు తమ్మిశెట్టి జానకీదేవి, ఆరుద్ర భూలక్ష్మి, ఊట్ల దుర్గామల్లేశ్వరీ, మంచికలపూడి వైష్ణవి, జగ్గారపు రామమోహనరావు, ఆకురాతి నాగేంద్రం, జొన్నాదుల బాలకృష్ణ, గాజుల శ్రీనివాసరావు, పడవల మహేష్, జనసేన నేత షేక్ సుభానీ తదితరులు పాల్గొన్నారు.


మంగళగిరి మెయిన్ బజారులో చెరుకు రసం తయారు చేస్తున్న మహిళతో మాట్లాడుతున్న బ్రాహ్మణి


మంగళగిరిలో చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న నారా బ్రాహ్మణి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

- పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్

నరసరావుపేట రూరల్, ఏప్రిల్30: జిల్లాలో ని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక, అత్యం త సమస్యాత్మక, సాధారణ అనేవిధంగా విభజించామని దానికి తగ్గట్లు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సమస్యాత్మక పోలింగ్ కేంద్రలపై ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. నరసరావుపేట పరిధిలో ఉన్న జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను మంగళవారం జిల్లా ఎస్పీ బిందుమాదవ్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ త్వరలో జరగ నున్న సార్వత్రిక ఎన్నికలు -2024 దృష్ట్యా ప్రజలు ఓటు హక్కును ప్రశాంత వాతావర ణంలో స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తు న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శావల్యా పురం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన వేల్పూరు, పొట్లూరు, మతుకుపల్లి, కారు మంచి, కొత్తలూరు గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను ఎస్పీ బిందుమాదవ్ సంద ర్శించి అక్కడ భద్రతా ఏర్పాట్లు గురించి పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు నరసరావు పేట డీఎస్పీ వర్మ, వినుకొండ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, నరసరావుపేట రూరల్ సీఐ మల్లికార్జునరావు, శావల్యాపురం ఎస్ఐ సిహెచ్ సురేష్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.


జేఎన్‌టీయూలో స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్


మతుకుమల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ బిందుమాధవ్

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేం దుకు ప్రజలు సహకరించాలని ఎస్పీ గరిక పాటి బిందుమాధవ్ తెలిపారు. మండలం లోని సమస్యాత్మక గ్రామాలైన వేల్పూరు, పోట్లూరు, కొత్తలూరు, మతుకుమల్లి, కారు మంచి గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇష్టమైన రాజకీయపార్టీకి ఓటు వేయడం ప్రజలందరి హక్కని, ఎవ్వరూ ఎదుటివారిని బలవంతం చేయకుండా ఎవరి ఓటును వారు ప్రశాంతంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలను ఎవ్వరూ వ్యక్తిగతంగా తీసుకోవద్దని, ఒకే గ్రామంలో ఉండే ప్రజలంతా అన్నదమ్ముల్లా మెలగాలన్నారు. గ్రామాలలో ఎవ్వరితోనైనా సమస్యలుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీ వర్మ, రూరల్ సీఐ సుధాకర్‌రావు, ఎస్ఐ సురేష్ తదితరులు ఉన్నారు.

మద్యం దుకాణాల్లో తనిఖీలు

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎక్సైజ్ అధికారులు మంగళవారం ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సాతులూరు, నరసరావుపేట షాపు నెంబరు 07306, 07998, 07294 మద్యం దుకాణాలు, పట్టణంలోని సమత, ఎస్‌కే, టానిక్ బార్‌లను తనిఖీ చేశారు. ఎక్సైజ్ శాఖ గుంటూరు జోన్ డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావు ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఈ దాడుల్లో విజిలెన్స్ సహాయ కమిషనర్ వీ రేణుక, డీసీ స్క్వాడ్, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. షాపులు, బార్ల సిబ్బంది ఎన్నికల నియమావళి సెక్షన్ - 9 ప్రకారం, ఎక్సైజ్ రూల్ ప్రకారమే అమ్మకాలు జరపాలని సూచించారు.


రికార్డులను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక

ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న మద్యం సీసాలు స్వాధీనం

దాచేపల్లి, ఏప్రిల్ 30: సూట్‌కేస్‌లో భద్రపరిచి ఆర్టీసీ బస్సులో మిర్యాలగూడ నుండి దాచేపల్లికి ప్రయాణం చేస్తున్న బస్సులో తరలిస్తున్న మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం దాచేపల్లి మండలం పొందుగల రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు నిర్వహిస్తున్న సాధారణ తనిఖీలలో అనుమానాస్పదంగా వున్న సూట్‌కేసును పరిశీలించగా అందులో 36 ఫుల్ బాటిల్స్ లభించాయి. వీటికి సంబంధించిన వ్యక్తుల గురించి బస్సు ఆపి పోలీసులు తనిఖీ చేస్తుండగా ఆ వ్యక్తి బస్సు దిగి పరారైనట్లుగా పోలీసులు గుర్తించారు. అతని కోసం సీసీ కెమెరాలలో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. పట్టుబడిన మద్యం విలువ రూ.30 వేల వరకు వుంటుందని పోలీసులు తెలిపారు. దాచేపల్లి సీఐ సురేంద్ర బాబు పర్యవేక్షణలో ఎస్ఐ శివనాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మద్యం పట్టుకున్న దాచేపల్లి సీఐ సురేంద్రబాబు, ఎస్ఐ శివనాగరాజు


సీఈవో ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేస్తున్న వర్ల రామయ్య వంశీ కృష్ణ

డీఎస్పీ సుధాకర్‌పై సీఈవోకు ఫిర్యాదు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 30: గవర్నర్ క్యాంప్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పొన్నూరుకు చెందిన డీఎస్పీ కూచిపూడి సుధాకర్‌పై మంగళవారం టీడీపీ నాయకులు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. పొన్నూరు మండలం మునిపల్లె గ్రామానికి చెందిన కూచిపూడి సుధాకర్ గవర్నర్ బంగళాలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. సుధాకర్ సతీమణి కూచిపూడి స్వరూప రాణి మునిపల్లె సర్పంచ్‌గా ఉన్నారు. ఆయన సోదరుడు పలు కేసుల్లో ముద్దాయి అయినటువంటి రాజకుమార్ ద్వారా సుధాకర్ వైసీపీ లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాజ్ కుమార్ ద్వారా ఫోనులో బెదిరింపుకుల పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఆధారాలతో సహా ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీ కృష్ణ సీఈవోకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీఈవో తెలిపినట్లు టీడీపీ నేతుల చెప్పారు.

అంబటి మురళిపై ఫిర్యాదు...

వైసీపీ పొన్నూరు అభ్యర్థి అంబటి మురళీకృష్ణపై టీడీపీ నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని సీఈవో ముకేష్ కుమార్ మీనాకు మంగళవారం ఫిర్యాదు చేశారు. సోమవారం పొన్నూరు పట్టణంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభా వేదికపై అంబటి మురళి ప్రసంగిస్తూ కులాల ప్రస్తావన తీసుకురావటం పట్ల టీడీపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు.

అంబటి మురళిని నిలదీసిన దళితులు

పొన్నూరుటౌన్, ఏప్రిల్30: వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణకు సొంత పార్టీ నుంచే చేదు అనుభవం ఎదురైంది. పొన్నూరు మండలం, కొండమూది గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారానికి మురళీకృష్ణ వచ్చారు. దళితవాడ వద్దకు ప్రచారం చేరుకోగానే ఆ ప్రాంత వాసులు ఒక్కసారిగా అంబటి మురళీ ప్రచారాన్ని అడ్డుకొని నిలదీశారు. ఒక వర్గం వారిని ప్రోత్సహిస్తున్నారని వారి వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని దళితవాడ ప్రజలు తెలిపారు. అంతే కాకుండా మురళీ ప్రోత్సహిస్తున్న వ్యక్తులు గతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారని, గ్రామంలో చిచ్చుపెట్టి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించటంతో గందరగోళం నెలకొంది. మురళి సమాధానం చెప్పకుండా అక్కడి నుంచి ముందుకు కదలివెళ్లటంతో ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ దృశ్యాలను చిత్రీకరిస్తున్న వ్యక్తులు ఫోన్లు లాక్కొని ఫొటోలు, వీడియోలు బలవంతంగా డిలీట్ చేయించారు.


కొండమూదిలో అంబటి మురళీ ప్రచారం వద్ద అభ్యంతరం తెలియజేస్తున్న దళిత వాడ ప్రజలు

అన్నివర్గాలకు న్యాయం చేయడమే కూటమి ఎజెండా

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్నివర్గాలకు న్యాయం చేయడమే ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో ఎజెండాఅని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. ఎన్డీయే కూటమి మేనిఫెస్టో చూసి అధికారపార్టీలో వణకు మొదలైందని, ప్రస్తుతం ఉన్న నాయకులు ఇద్దరు సంపద సృష్టిస్తారన్న నమ్మకం ప్రజలలో ఉందన్నారు. ముఖ్యంగా యువత, పేద, బడుగు బలహీన వర్గాల వారికి మేలు జరిగే విధంగా మేనిఫెస్టోను రూపొందించారన్నారు. యువత భవిష్యత్ కోసం అధికారంలోకి రావడంతోటే ముందుగా మెగా డీఎస్సీపై సంతకం చేసి అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, అదే విధంగా ఉద్యోగాలు లేనివారికి నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పిన నాయకుడు చంద్రబాబునాయుడన్నారు. ఈ రోజు సంపద సృష్టించాలన్న, సంపదను పెంచాలన్న నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని, కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ ఒకసారి ఆలోచించి రాబోయే ఎన్నికలలో ఎన్డీయే కూటమికి తమ మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో గెలింపాచాలని కోరారు.



ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందితో ఎస్పీ బిందు మాధవ్, సిబ్బంది

పోలీసు సిబ్బందికి ఘన సన్మానం

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 30: పల్నాడు జిల్లా పోలీసు శాఖలో సేవలు అందించి సోమవారం ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ షేక్ సలాం, హెడ్ కానిస్టేబుల్ బయ్యవరపు శంకరరావులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎడ్మిన్ అదనపు ఎస్పీ రాఘవేంద్ర, ఏఆర్ అదనపు ఎస్పీ రామచంద్రరరాజు, ఏఆర్ డీఎస్పీ ఎం గాంధీ, ఎస్బీ సీఐ ప్రభాకర్, ఏవో రామారావు, ఎంటీ ఆర్ఐ కృష్ణ, వెల్ఫేర్ ఆర్ఐ గోపీరావు, పోలీసు అసోసియేషన్ ప్రతినిధులు మాణిక్యాలరావు, సన్మాన గ్రహీతలు సలాం, శంకరరావు, వారి కుటుంబ సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర ఎన్నికల వ్యయ అధికారి జిల్లాలో పర్యటన

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 30: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్‌కుమార్ నేడు ఉదయం పల్నాడు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలోని 1 పార్లమెంటు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల ఖర్చుల రిజిష్టర్‌లను పరిశీలించనున్నారు.

6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

రొంపిచర్ల, ఏప్రిల్ 30: మండలంలోని రెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ పాఠశాలలో గత నెల 21వ తేదీన 6వ తరగతి ప్రవేశ పరీక్షలను నిర్వహించారు. వీటి ఫలితాలను సోమవారం విడుదల చేసినట్టు ప్రిన్సిపాల్ రవినాయక్ తెలిపారు. 246 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చేసుకున్న వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్ నెంబరు ద్వారా మార్కుల మెమోను పొందాలని కోరారు. తదుపరి అడ్మిషన్ ప్రభుత్వం నిర్ణయించి మెరిట్, రోస్టర్ ఆధారంగా జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మార్కుల మెమోను పొందాలని కోరారు.

వెంకయ్య మృతి టీడీపీకి తీరని లోటు

● జీవీ ఆంజనేయులు



గన్నమనేని వెంకయ్య పార్థివదేహం వద్ద నివాళి అర్పిస్తున్న జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఏప్రిల్ 30: ఈపూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గన్నమనేని వెంకయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులుతో పాటు ఆయన సతీమణి లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేనపార్టీ నాయకులు నిశంకర శ్రీనివాసరావు, నాగశ్రీనురాయల్‌లు గన్నమనేని వెంకయ్య పార్థివ దేహంపై పార్టీ జెండా ఉంచి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గన్నమనేని వెంకయ్య టీడీపీకి చేసిన సేవలు మరవలేనివని, ఎప్పుడు తనకు సలహా సంప్రదింపులతో తనకు చేదోడువాదోడుగా ఉన్నారని, ఆయన లేనిలోటు పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

రొంపిచర్ల, ఏప్రిల్ 30: మండలంలోని పలు గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఉషారాణి మంగళవారం పరిశీలించారు. కొనకంచివారిపాలెం, గోగులపాడు, అలవాల, సుబ్బయ్యపాలెం, తురుమెళ్ళ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులతో, స్థానికులతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ పాల్‌రాజురవీంద్ర, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

టెన్త్‌లో 550 మార్కులు దాటిన వారికి ప్రతిభా పురస్కారాలు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30: స్టేట్ సిలబస్ పదో తరగతిలో 550 మార్కులు, సీబీఎస్ఈ సిలబస్‌లో 450 మార్కులు, ఐసీఎస్ఈ సిలబస్‌లో 550 మార్కులు దాటిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందివ్వనున్నట్లు మాస్టర్ మైండ్స్ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం 4గంటలకు ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో జరుగుతుందన్నారు. అదనపు సమాచారం కోసం 9248722218, 7995330102ను సంప్రదించాలన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

వినుకొండటౌన్, ఏప్రిల్ 30: చెక్కవాగు సమీపంలో ఐటీడీఏ ప్రాజెక్టు పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న గిరిజన గురుకుల పాఠశాల భవనాన్ని ప్రాజెక్టు అధికారి రవీంద్రరెడ్డి మంగళవారం సందర్శించారు. భవన నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈ ఎస్కే రియాజ్ ఉద్దీన్, కాంట్రాక్టర్ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రొంపిచర్ల, ఏప్రిల్ 30: మండలంలోని గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు ఏఈ రాంబాబు మంగళవారం తెలిపారు. విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు. అన్ని సబ్ స్టేషన్‌ల పరిధిలోని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

ఈపూరు మండలంలో...

ఈపూరు, ఏప్రిల్ 30: విద్యుత్ సరఫరాలో మే 1, 2 తేదీల్లో అంతరాయం కలుగుతుందని ఏఈ ఎస్ గాంధీబాబు మంగళవారం తెలిపారు. 11కేవీ ఫీడర్ లైన్‌కు మరమ్మతులు చేసేందుకు సరఫరాను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిలిపివేస్తామన్నారు. 1వ తేదీన ఈపూరు, కొచ్చెర్ల, బొగ్గరం, కొండాయిపాలెం, ఊడిజర్ల, ముప్పాళ్ళ చిట్టాపురం 2వతేదీన భద్రుపాలెం, అగ్నిగుండాల, యర్రగుంట తండా, ఇనుమెళ్ల గ్రామాల ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మోటారు సైకిల్ దొంగతనం చేసిన వ్యక్తికి జైలు

నూజెండ్ల, ఏప్రిల్ 30: ఐనవోలు స్టేషన్ పరిధిలో ఏడు కేసుల్లో 33 ద్విచక్ర వాహనాలను దొంగిలించిన కేసుల్లో ముద్దాయిలు యాతం వీర భద్రరావుకు ఐదు నెలల సాధారణ జైలుశిక్ష న్యాయమూర్తి విధించినట్టు ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. ఈ ఏడు కేసుల్లో ప్రాసిక్యూషన్ తరపున దండె వెంకటేశ్వర్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ ఈ శివారెడ్డిలు బాధ్యతాయుతంగా పని చేశారన్నారు.

డ్రిల్ మాస్టర్ కాకుమాను నాగేశ్వరరావు మృతి

వినుకొండ, ఏప్రిల్ 30: స్థానిక లయోలా హైస్కూల్‌లో డ్రిల్ మాస్టార్‌గా సేవలు అందించిన డ్రిల్ మాస్టార్ కాకుమాను నాగేశ్వరరావు (70) అనారోగ్యంతో గుంటూరులో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. విష్ణుకుండి నగర్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన శిష్యులు పెద్ద సంఖ్యలో మాస్టారు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

డిగ్రీ కళాశాల అటెండర్ పోలమ్మ మృతి

డిగ్రీ కళాశాల్లో కాంట్రాక్ట్‌పై అటెండర్‌గా పనిచేస్తున్న పోలమ్మ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె 40 సంవత్సరాలుగా డిగ్రీ కళాశాలలో చేస్తున్న సేవలను పూర్వ విద్యార్థులు ఆమె చేసిన సేవలను గురించి కొనియాడారు. ఆమెకు బంధువులు ఎవరు లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమె నివాసానికి చేరుకొని అంత్యక్రియలకు సహకారం అందించారు.

అన్నివర్గాలకు టీడీపీ అండగా ఉంటుంది: జీవీ

శావల్యాపురం, ఏప్రిల్ 30: వైసీపీ అరాచక పాలనపై విరక్తి చెంది కొత్తగా పార్టీలోకి చేరిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జీవీ ఆంజనేయులు అన్నారు. శావల్యాపురంలోని కొత్త ఎస్టీకాలనీకి చెందిన 60 కుటుంబాలు వైసీపీని వీడి మంగళవారం టీడీపీలోకి చేరాయి. మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన ఎస్టీ కాలనీకి విచ్చేసి కొత్తగా పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, గ్రామ అధ్యక్షుడు నలమాటి వెంకటేష్, నాయకులు యరమాసు కోటేశ్వరరావు, గడిపూడి విశ్వనాథం, గోరింట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్‌రావు, కర్రి పెదఅంజయ్య, పాలడుగు సత్యనారాయణ, చెరుకూరి ప్రసాదు, కాకాని వేణు, చెవల వెంకటకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన

జంగాలపల్లిలో జీవీ ప్రచారం

నూజెండ్ల, ఏప్రిల్ 30: మండలంలోని జంగాలపల్లి గ్రామంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి రావటం ద్వారా సూపర్ - 6 పథకాల అమలుతో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. తనకు అవకాశం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేశానని, ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అహంకారంతో వ్యవహరిస్తూ ప్రజలను, నాయకులను దారుణంగా అవమానిస్తూ బూతులు తిడుతున్నాడన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు లగడపాటి వెంకటరావు, రొడ్డా వీరాంజనేయరెడ్డి, జెడ్డా రామయ్య పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ అండగా ఉంటాం : జీవీ, మక్కెన

వినుకొండ టౌన్, ఏప్రిల్ 30: నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ ఇళ్ళ, అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయిస్తామని జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు. కారంపూడి రోడ్డులోని బృందావన్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆంజనేయులు కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తామని హామఈ ఇచ్చారు. ఈ సందర్భంగా జీవీతోపాటు ఆయన సతీమణి లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన సమన్వయకర్త నాగశ్రీనురాయల్, బీజేపీ ఇన్‌చార్జి యార్లగడ్డ లెనిన్, అసోసియేషన్ అధ్యక్షుడు కేసానపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



వెలమావారిపాలెంలో ప్రచారం చేస్తున్న హరీష్‌బాబు, సత్యకృష్ణ దంపతులు

కూటమిని గెలిపించాలి: హరీష్‌బాబు

వెలమావారిపాలెం (శావల్యాపురం), ఏప్రిల్ 30: పేదల అభ్యున్నతి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని ఉమ్మడి కూటమి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుడు గోనుగుంట్ల హరీష్‌బాబు అన్నారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేల్పూరు పంచాయతీ పరిధిలోని వెలమావారిపాలెంలో హరీష్‌బాబు, సత్యకృష్ణ దంపతులు సోమవారం రాత్రి ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. హరీష్‌బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి జీవీని ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ పారా హైమావతి, టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, బొల్లా పేరయ్య, దొడ్డా ఏడుకొండలు, సాదినేని కృష్ణమూర్తి, యేగినాటి తిరుపతిరావు, గడిపూడి విశ్వనాదం, యరమాసు కోటేశ్వరరావు, గోరింట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్‌రావు, బోయపాటి మహేష్ పాల్గొన్నారు.

టీడీపీ కూటమి మేనిఫెస్టో చూసిన తరువాత

వైసీపీలో ఎవ్వరూ మిగిలే పరిస్థితి లేదు

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 30: చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించిన కూటమి మేనిఫెస్టో చూసిన తరువాత అధికార వైసీపీలో ఎవ్వరూ మిగిలే పరిస్థితి లేదని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం మండలంలోని ఈవూరివారిపాలెంలో ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారిని మాజీ మంత్రి ప్రత్తిపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు పసుమర్రుకు చెందిన 20 కుటుంబాలు మునిసిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు ఆధ్వర్యంలో, పట్టణంలోని 38వ వార్డుకు చెందిన పది కుటుంబాలు టీడీపీ నాయకులు జంగా వినాయకరావు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి, అభివృద్ధి అవకాశాలు ఊసే లేని వైసీపీ మేనిఫెస్టోకంటే మెరుగైన సంక్షేమం, మరింత అభివృద్ధితో పాటు మహిళలకు, యువతకు బాసటగా ఎన్డీఏ మేనిఫెస్టో ఉందని ప్రశంసించారు. సంక్షేమ ఫలాలతో పాటు 20లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలంటే ఆ ఒక్క అంశమే రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చబోతుందని ప్రత్తిపాటి తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చంద్రబాబు, మోదీ, పవన్ కళ్యాణ్ లాంటి ధృఢ చిత్తం, సమాజం పట్ల బాధ్యత, ఆలోచన ఉన్న వారికే సాధ్యమని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా సంపద సృష్టించటం, సంక్షేమానికి పంచటం ఎలానో ప్రజా ప్రభుత్వం ద్వారా మరోసారి నిరూపించ బోతున్నామని తెలిపారు.



టీడీపీలో చేరిన వారితో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

గాజు గ్లాసు గుర్తు ఇతరులకు కేటాయింపు వైసీపీ కుట్ర

జనసేన పార్టీ గుర్తు అయిన గాజు గ్లాసును ఇతరులకు కేటాయించడం వైసీపీ కుట్రలో భాగమేనని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు మంగళవారం ఇక్కడ ఆరోపించారు. ఇటువంటి కుట్రలను వైసీపీ మానుకోవాలని ఆయన అన్నారు. తెలుగుదేశం కూటమి ఓట్లు చీల్చేందుకే వైసీపీ తన అధికార బలాన్ని ఉపయోగించుకొని ఈ కుతంత్రాలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. జనసేన పోటీలో లేని చోట్ల గాజు గ్లాసు ఫ్రీ సింబల్‌గా పెట్టి స్వతంత్రులకు కేటాయించాలన్న ఈసీ నిర్ణయం తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు.

గురువులను అవమానించిన దుర్మార్గుడు జగన్

● డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30: గురువులను దైవంగా బావించే దేశంలో మద్యం దుకాణల వద్ద కాపలాపెట్టి, మరుగుదొడ్లు శుభ్రం చేయించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ధ్వజమెత్తారు. నరసరావుపేట పట్టణంలోని నవయుగ కన్వెన్షన్‌లో నియోజకవర్గస్థాయి ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ గురువులతోనే సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. అలాంటి గురువులను అవమానించి, అణిచివేసిన నీచుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులంతా చంద్రబాబు హయాంలో నియమితులైన వారేనన్నారు. ఉపాధ్యాయ నియామకాలు లేకుండా విద్యా వ్యవస్థను జగన్‌రెడ్డి నాశనం చేశాడన్నారు. అధికారంలోకి వస్తే తొలి సంతకం డీఎస్సీ పైనే అని చెప్పిన చంద్రబాబుని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు.

మరుగుదొడ్ల సదుపాయం కూడా కల్పించలేపోయారు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30: రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన రైతు బజార్లు, కూరగాయల మార్కెట్లలో జగన్‌రెడ్డి వచ్చాక కనీసం తాగునీరు. మరుగుదొడ్ల సదుపాయం కూడా కల్పించలేపోయాడని టీడీపీ. జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం నరసరావుపేట పట్టణంలోని ఆరో వార్డు బాబాపేట హోల్‌సెల్ కూరగాయల మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ మార్కెట్‌లో కనీస సదుపాయాలు కూడా కల్పించని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దుకాణాలను మాత్రం ఆక్రమించుకున్నాడన్నారు. సొంత వారికి షాపులు అమ్ముకున్నాడని, తాగునీరు కూడా ఇవ్వలేని సన్నాసి మనకు ఎమ్మెల్యేగా ఉండడం మన దౌర్భగ్యం అన్నారు. గెలిచిన తర్వాత మార్కెట్ల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అరవిందబాబు కూరగాయల మూటను మోశారు.



మార్కెట్‌లో మూటమోస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు తదితరులు

ఆటోనగర్ హామీ ఏమైంది గోపిరెడ్డి: అరవిందబాబు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30: ఆటోనగర్ హామీ ఏమైంది ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అంటూ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రశ్నించారు. మంగళవారం నరసరావుపేట పట్టణంలోని బత్తిని గార్డెన్స్‌లో మోటార్‌ఫీల్డ్ కార్మికులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ సరిగ్గా రెండేళ్ల క్రితం 2022 ఏప్రిల్ 7న నిర్వహించిన వలంటీర్ల సభలో నరసరావుపేటకు ఆటోనగర్ మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. రెండేళ్ళు గడిచిపోయినా ఇంతవరకు ఒక్క అడుగు కూడా వేయలేకపోవడం ప్రభుత్వ చేతకానితనం కాదా అని ప్రశ్నించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాగానే నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఆటో మొబైల్ రంగం విస్తరణకు అండగా నిలుస్తామన్నారు. అధికారంలోకి రాగానే ప్రతివర్గాన్ని ఆదుకుంటామని, ఆటోనగర్ ఏర్పాటుతో నియోజవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు, కపిలవాయి విజయకుమార్, శ్రీను, జనసేన నాయకుడు శ్రీనివాసరావు, మోటార్ ఫీల్డ్ యూనియన్ సభ్యులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అరవిందబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

కొత్తపాలెంలో డాక్టర్ అమూల్య ప్రచారం

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 30: నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ' పథకాలతోనే రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు కుమార్తె డాక్టర్ అమూల్య పేర్కొన్నారు. నరసరావుపేట మండలం కొత్తపాలెంలో డాక్టర్ చదలవాడ అరవింద బాబు కుమార్తె డాక్టర్ అమూల్యపట్టణ ప్రముఖ డాక్టర్లు డాక్టర్ హిమజ ,డాక్టర్ హరిక, మండలాధ్యక్షుడు వివ్వేశ్వరరావు, కూటమి నేతల ఆధ్వర్యంలో ప్రజాగళం జాతర పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలకు చెందిన కరపత్రాలను పంపిణీ చేశారు.

● డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు నరసరావుపేట పట్టణంలోని బాలయ్యనగర్ నుంచి పట్టణ టీడీపీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు సంఘీబావం తెలిపారు.

● రొంపిచర్ల: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని నమ్మి మోసపోయామని మాచవరం గ్రామస్తులు ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన కూటమి అసెంబ్లీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు ముందు వాపోయారు. సోమవారం రాత్రి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ సయ్యద్ జిలానీ, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, కలపవాయి విజయ కుమార్ పాల్గొన్నారు. మండలంలోని అలవాల గ్రామానికి చెందిన పలు కుటుంబాలు అరవింద బాబు సమక్షంలో టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, అలవాల గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సీజీజీ బ్యాంకు నూతనశాఖ ప్రారంభం

ఈపూరు, ఏప్రిల్ 30: మండలంలోని ముప్పాళ్ళలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నూతన శాఖను చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బం ది పాల్గొన్నారు.

కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 30: స్థానిక కేసానుపల్లి కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. కంప్యూటర్‌సైన్స్ విద్యార్థులు ఆరుగురు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.

వినుకొండలో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు

వినుకొండ టౌన్, ఏప్రిల్ 30: వినుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేస్తున్న అభ్యర్థుల జాబితాను సోమవారం రాత్రి ఆర్వో సుబ్బరావు విడుదల చేశారు. బొల్లా బ్రహ్మనాయుడు (వైసీపీ), గోనుగుంట్ల వెంకట శివసీతా రామాంజనేయులు (టీడీపీ). గడ్డం రమణ, ఉత్సల చిన్న కాశిం, షేక్ బాజి, బచ్చు వెంకట రవికుమార్, చిరంజీవి నాయక్, నరాలశెట్టి శ్రీనివాసరావు, చెన్నా శ్రీనివాసరావు (కాంగ్రెస్), బొల్లా వీరాంజనేయులు, జెడ్డ శ్రీనివాసరావు, మాసిపోగు ఏసోబు (బీఎస్పీ), ములక సీతారాం, కూకట్లపల్లి ప్రసాద్, నోటాతో కలుపుకొని 15మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఆర్వో తెలిపారు.

చదువు సంస్కారాన్ని నేర్పిస్తుంది: కలెక్టర్



వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

చిలకలూరిపేట, ఏప్రిల్ 30: చదువు సంస్కారాన్ని, విజ్ఞానాన్ని అందిస్తుందని, నలుగురిలో విలువను పెంచుతుందని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ మంగళవారం అన్నారు. చిలకలూరిపేట మండలంలోని మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు వ్యక్తి జీవితానికి ఒక దారి చూపుతుందని, తనకోసం ఒక గమ్యాన్ని ఏర్పరుస్తుందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు నవోదయ విద్యాలయం బాటలు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ధనలక్ష్మి గ్రూపు సంస్థల డైరెక్టర్ లింగయ్యచౌదరి గౌరవ అతిథిగా హాజరై వివిధ పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. విద్యాలయం ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

గుంటూరు, ఏప్రిల్ 30: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన హెడ్ కానిస్టేబుల్‌ను పల్నాడు జిల్లా ఎస్పీ సస్పెండ్ చేశారు. లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాంచెస్టర్ రోడ్‌లో 28న సాయంత్రం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సభలో పల్నాడు జిల్లాలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు స్టేజిపైకి ఎక్కి కాబోయే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అంటూ ప్రసంగించాడు. దీనిపై గుంటూరు ఈస్ట్ అసెంబ్లీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం మెంబర్ అయిన సీహెచ్ భరత్ ఇచ్చిన రిపోర్ట్ మేరకు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన సదరు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సదరు హెడ్ కానిస్టేబుల్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందున శ్రీనివాసరావును విధులు నుంచి సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు చేపట్టారు.

టీడీపీ అభ్యర్థులను గెలిపించండి: లావు రత్తయ్య

నాదెండ్ల, ఏప్రిల్ 30: అభివృద్ధికి పాటుపడే టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత, టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తండ్రి డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. మండలంలోని గణపవరంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన శ్రీకృష్ణదేవరాయలు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించారన్నారు. శ్రీ కృష్ణదేవరాయలతో పాటు ప్రత్తిపాటి పుల్లారావును సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు, కెల్లంపల్లి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌సాహెబ్‌పాలెంలో పోలీసుల కార్డన్‌సెర్చ్

నాదెండ్ల, ఏప్రిల్ 30: మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెంలో మంగళవారం తెల్లవారు జామున కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. తెల్లవారు జామున 4గంటలకే గ్రామానికి కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 11 మోటారు బైక్‌లను స్వాధీనం చేసుకుని, అనంతరం ధ్రువీకరణపత్రాలు చూపించటంతో మోటారు బైక్‌లను అప్పగించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకూడదన్న ఉద్దేశంతోనే ముందుగా తనిఖీలు నిర్వహించామని నాదెండ్ల ఎస్ఐ బాలరామిరెడ్డి, యడ్లపాడు ఎస్ఐ శామ్యూల్‌రాజులు తెలిపారు.

బీజేపీలో చేరిన వైసీపీ వర్గీయులు

నాదెండ్ల, ఏప్రిల్ 30: మండలంలోని కనపర్రు గ్రామానికి చెందిన వైసీపీ వర్గీయులు బీజేపీలో చేరారు. గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మొగిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకర్ బాబు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, సీనియర్ బీజేపీ నాయకులు పోట్రు పూర్ణచంద్రరరావు, కస్తూరి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నింటి నాగేశ్వరరావులు కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.

ఇరవై మద్యం బాటిళ్లు స్వాధీనం

యడ్లపాడు, ఏప్రిల్ 30: నిబంధనలకు విరుద్ధంగా మద్యం కలిగి ఉన్న ఓ వ్యక్తిని పోలీసుల అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సంగంగోపాలపురం గ్రామానికి చెందిన మల్లవరపు దుర్గారావు నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలిస్తున్నాడు. చెంఘీజ్‌ఖాన్‌పేట సమీపంలోని ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 20క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు అతనిపై కేసు నమోదు చేశామన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం ఒక్క బాటిల్ ఉన్నా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

తలార్లపల్లిలో బీజేపీ ఇంటింటి ప్రచారం

నూజెండ్ల, ఏప్రిల్ 30: మండలంలోని తలార్లపల్లి గ్రామంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులైన లావు శ్రీకృష్ణ దేవరాయలు, జీవీ ఆంజనేయులు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం తలార్లపల్లి గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండ్లూరి వీరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు యాదాల అనీల్‌కుమార్, జెడ్డా లక్ష్మీనారాయణ, వేమా ఏడుకొండలు, పగ డాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

25వ వార్డులో బీజేపీ కార్యాలయం ప్రారంభం

వినుకొండ, ఏప్రిల్ 30: పట్టణంలోని మెయిన్‌బజార్ 25వ వార్డులో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమి అభ్యర్థులైన జీవీ, కృష్ణదేవరాయలు గెలుపు కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ లెనిన్ మంగళవారం ప్రారంభించారు.

అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి: లీలావతి

వినుకొండటౌన్, ఏప్రిల్ 30: అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి డిమాండ్ చేశారు. మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలో అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమై, కట్టుబట్టలతో మిగిలిన పాలేటి శోభన్‌బాబు, పాలేటి చిరంజీవి, పాలేటి మరియదాసు కుటుంబాలను ఆమె మంగళవారం పరామర్శించారు. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పీడీ రాధాకృష్ణమూర్తికి స్వర్ణనంది అవార్డు

శావల్యాపురం, ఏప్రిల్ 30: అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ ఆదర్శ కళానిలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణనంది పురస్కారాలు-2024లో శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు రాగుల రాధాకృష్ణమూర్తికి స్వర్ణనంది అవార్డును అందజేశారు. హైదరాబాద్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డును అందజేశారు. పాఠశాలలోని బాలికలను క్రీడల్లో ప్రోత్సహించి వారికి శిక్షణనిచ్చి జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో బాగా రాణిం చేలా తీర్చిదిద్దినందుకు గాను అవార్డును అందజేశారు.